ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
5 జయశంకర్ భూపాలపల్లి
ఆదివారం 18 మే 2025



పుష్కరిణికి హారతి పడుతున్న భక్తురాలు

భక్తజనా.. సంగమం

సరస్వతీ పుష్కరాలకు పోటెత్తిన జనం

- వారాంతపు సెలవులతో త్రివేణీ సంగమానికి పెరిగిన రద్దీ
- మూడో రోజు లక్ష మందికిపైగా వచ్చినట్టు అంచనా
- పితృదేవతలకు పిండ ప్రదానం చేసిన డిప్యూటీ సీఎం
- పుణ్యస్నానమాచరించిన మంత్రి తుమ్మల
- అర్ధరాత్రి వర్షంతో అంతా అతలాకుతలం
- ముక్తీశ్వరుడి దర్శనానికి తప్పని తిప్పలు
- కాళేశ్వరం దారిలో కిలోమీటర్ల మేర ట్రాఫిక్ జామ్

6

త్రివేణి సంగమం వద్ద పుణ్యస్నానాలు ఆచరిస్తున్న భక్తులు


ముక్తీశ్వరుడికి అభిషేకం చేస్తున్న డిప్యూటీ సీఎం భట్టి దంపతులు


పుష్కరిణికి పూజలు చేస్తున్న మంత్రి తుమ్మల, ఖమ్మం ఎంపీ రఘురామ్‌రెడ్డి, భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర

తాళం తెరుచుకుంది!

- సైన్స్ సెంటర్‌లోని ఎస్సీ, ఎస్టీ సెల్‌ను ఓపెన్ చేసిన అధికారులు
- ఉద్యోగులు లేక ఖాళీగానే ఉన్న కార్యాలయం
- అక్రమాలపై డీఎస్‌టీకి ఉద్యోగుల ఫిర్యాదుకు ఏర్పాట్లు
- నిధుల దుర్వినియోగంపై దృష్టి పెట్టని కలెక్టర్
- చర్చనీయాంశమైన 'ఆంధ్రజ్యోతి' కథనం



ఖాళీగా ఉన్న కార్యాలయం

తెరుచుకున్న సైన్స్‌సెంటర్‌లోని ఎస్సీ, ఎస్టీ సెల్ కార్యాలయం

వరంగల్, మే 17 (ఆంధ్రజ్యోతి ప్రతినిధి): వరంగల్ సైన్స్ సెంటర్‌లోని ఎస్సీ, ఎస్టీ సెల్ కార్యాలయం తాళం తెరుచుకుంది. శనివారం 'ఆంధ్రజ్యోతి' ఉమ్మడిజిల్లా సంచికలో 'టీజీ కాస్ట్ నిధుల్లో గోల్‌మాల్' శీర్షికన ప్రచురితమైన కథనం చర్చనీయాంశమైంది. పైఅధికారుల ఆదేశాలతో ఎట్టకేలకు ఎస్సీ, ఎస్టీ సెల్ తాళం తెరుచుకుంది. అయితే వరంగల్ సైన్స్ సెంటర్‌కు ఎస్సీ, ఎస్టీల స్థితిగతులపై అధ్యాయనం చేసేందుకు డిపార్ట్‌మెంట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ (డీఎస్‌టీ), న్యూఢిల్లీ కేటాయించిన నిధుల గోల్‌మాల్‌పై విచారణపై అధికారులు మీనమేషాలు లెక్కిస్తుండటం పలు అనుమానాలకు తావిస్తోందన్న చర్చ జరుగుతోంది. రాష్ట్ర వ్యాప్తంగా ఎస్సీ, ఎస్టీల స్థితిగతులపై పరిశోధనలు చేసేందుకు మూడేళ్లకు గాను డీఎస్‌టీ రూ.8,08,92,521 కేటాయించింది. ఇందులో మొదటి విడత రూ.1,77,37,953, రెండో విడత రూ.1,65,04,328.. మొత్తం రెండు విడతల్లో రూ.3,42,42,281 విడుదల చేయగా, ఇంకా రూ.4,66,50,240 విడుదల చేయాల్సి ఉంది. అయితే పరిశోధనల రిపోర్టులు చేయకుండానే రెండు ఏజెన్సీలకు నిధులు విడుదల చేయటం, ఉద్యోగులను పరిశోధనలకు పంపించకపోవడం లాంటి అంశాలు డీఎస్‌టీ దృష్టికి వెళ్లింది. ఈ క్రమంలో ప్రాజెక్టుకు కేటాయించిన మూడేళ్ల కాలవ్యవధి కూడా పూర్తయింది. అయితే మూడో విడత నిధులు విడుదల చేయకపోవటం, ప్రాజెక్టు పూర్తయినట్లుగా డీఎస్‌టీ నుంచి టీజీ కాస్ట్‌కు ఎలాంటి సమాచారం రాలేదు. అయినప్పటికి వరంగల్ సైన్స్ సెంటర్ అధికారులు ఎస్సీ, ఎస్టీ సెల్ కార్యాలయానికి తాళం వేయటంతో పాటు ఓ అధికారి వేధింపులతో బయటకు కొందరు ఉద్యోగులు వెళ్లిపోగా, మిగిలిన ఇద్దరిని కూడా ఆఫీసుకు రావద్దని చెప్పడం చర్చనీయాంశంగా మారింది. ప్రస్తుతం ఉద్యోగులు లేకుండా ఆఫీసు మాత్రమే మిగిలింది.

సూత్రధారి ఎవరు?

టీజీ కాస్ట్ నిధుల గోల్‌మాల్‌లో అసలు సూత్రధారి ఎవరనేది చర్చనీయాంశంగా మారింది. డీఎస్‌టీ ఎంతో ప్రతిష్టాత్మకంగా ఎస్సీ, ఎస్టీల సామాజిక స్థితిగతులపై అధ్యయనం, అవగాహన కోసం నిధులు కేటాయిస్తే, వాటిని సద్వినియోగం చేయకుండా దారి తప్పించారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. దీని వెనుక ఎవరున్నారనే చర్చ జరుగుతోంది. సైన్స్ సెంటర్‌లోని ఓ అధికారితో పాటు మరికొందరి హస్తం ఉందనే ప్రచారం

మిగతా 8వ పేజీలో...

భక్తులకు ట్రాఫిక్ కష్టాలు

- ఏడు కిలోమీటర్ల మేర నిలిచిన వాహనాలు



కాళేశ్వరం, మే 17 (ఆంధ్రజ్యోతి) : సరస్వతీ పుష్కరాలకు వచ్చే భక్తుల సంఖ్య రోజురోజుకు పెరుగుతోంది. వారాంతం కావడంతో శనివారం ఉదయం నుంచే భక్తుల రాక మొదలవగా.. మహదేవపూర్-కాళేశ్వరం మధ్యలో సుమారు 7కిలో మీటర్ల మేర ట్రాఫిక్ జాం అయ్యింది. ఊహించని స్థాయిలో వాహనాలు రావడం, పోలీసు సిబ్బంది అప్రమత్తంగా లేకపోవడంతో భక్తులు ఇబ్బందులు పడ్డారు. సమస్య జటిలమవుతున్న విషయం తెలుసుకున్న కలెక్టర్ రాహుల్ శర్మ, ఎస్పీ కిరణ్ ఖరే తామే స్వయంగా బైకుపై వెళ్లి ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించే ప్రయత్నం చేశారు. మూడు కిలోమీటర్ల మేర వాహన శ్రేణి ఒకేలా వెళ్లేలా చర్యలు చేపట్టినా మరో నాలుగు కిలోమీటర్ల మేర వాహనాలు నిలిచాయి. ఆ తర్వాత తేరుకున్న సిబ్బంది ఏడు కిలోమీటర్ల మేర సిబ్బందిని ఏర్పాటు చేసి ట్రాఫిక్‌ను నియంత్రించారు. అయినప్పటికి వాహనదారులు గంటల తరబడి వేచి ఉండాల్సిన పరిస్థితి ఏర్పడింది.

టోల్ వసూల్ తాత్కాలిక నిలిపివేత

కాళేశ్వరం వచ్చే భక్తుల వాహనాలకు స్థానిక గ్రామపంచాయతీ ద్వారా టెండర్ ప్రక్రియలో టోల్ రుసుం వసూలు చేస్తున్నారు. శనివారం వాహనాలు భారీగా రావడం, టోల్ వసూలు ఆలస్యం కావడంతో కిలోమీటర్ల మేర ట్రాఫిక్ జామ్ అయ్యింది. దీంతో పుష్కరాలు ముగిసే వరకు తాత్కాలికంగా టోల్ వసూలును నిలిపేస్తూ కలెక్టర్ రాహుల్‌శర్మ టెండరు దారులకు ఆదేశాలు జారీ చేశారు.

పట్టుబడిన 20 మంది మావోయిస్టులు

- భారీ ఎత్తున ఆయుధాలు, మందు గుండు సామగ్రి స్వాధీనం
- అరెస్ట్ చూపిన ములుగు జిల్లా ఎస్పీ శబరీష్


మావోయిస్టుల అరెస్ట్ చూపుతున్న ములుగు జిల్లా పోలీసులు

ములుగు, మే 17(ఆంధ్రజ్యోతి): సీపీఐ మావోయిస్టు పార్టీకి చెందిన 20 మంది నక్సల్స్‌ను అరెస్ట్ చేశామని ములుగు జిల్లా ఎస్పీ శబరీష్ తెలిపారు. శనివారం జిల్లా కేంద్రంలోని ఎస్పీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారి అరెస్ట్ చూపడంతోపాటు, వివరాలను వెల్లడించారు. గత కొంత కాలంగా కర్రెగుట్టలను కేంద్రంగా చేసుకుని మావోయిస్టులు చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతుండడంతో కేంద్రబలగాలు ఆపరేషన్ కగార్‌లో భాగంగా కూంబింగ్ నిర్వహించారని, ఈ క్రమంలో మావోయిస్టులు అక్కడినుంచి తప్పించుకుని వివిధ ప్రాంతాలకు తరలి వెళ్తున్నట్లు పోలీసులకు సమాచారం అందిందన్నారు. దాంతో అప్రమత్తమైన పోలీసులు ములుగు జిల్లాలోకి నక్సల్స్ ప్రవేశించకుండా జిల్లా సరిహద్దు ప్రాంతాల్లో పటిష్ట బందోబస్త్ ఏర్పాటు చేశామన్నారు. ఈ క్రమంలో శుక్రవారం వెంకటాపూరం పోలీస్ స్టేషన్ పరిధిలోని పాలెం ప్రాజెక్ట్ వద్ద వాహనాలు తనిఖీ చేస్తుండగా ఆరుగురు మావోయిస్టులు, శనివారం ఉదయం వాజేడు పోలీస్ స్టేషన్ పరిధిలోని మురుమూరు అటవీ ప్రాంతం వద్ద పోలీసులు చేపట్టిన సెర్చ్ ఆపరేషన్‌లో ఏడుగురు మావోయిస్టులు, కన్నాయిగూడెం పోలీస్ స్టేషన్ పరిధిలో గుట్టల గంగారం గుత్తికోయ గ్రామ సమీపంలో పోలీసులు చేపట్టిన పెట్రోలింగ్‌లో ఏడుగురు మావోయిస్టులు పట్టుబడ్డారని తెలిపారు. మొత్తం 20 మంది మావోయిస్టులలో ఒక డివిజన్ కమిటీ సభ్యుడు, ఐదుగురు ఏరియా కమిటీ సభ్యులు, 14 మంది పార్టీ సభ్యులు ఉన్నారని అన్నారు. వీరు తెలంగాణ, చత్తీస్‌గఢ్ రాష్ట్రాలలో పలు నేరపూరిత ఘటనలలో పాల్గొన్నారని ఎస్పీ తెలిపారు. వీరి వద్ద నుంచి 5.56ఎంఎం ఇన్‌సాస్ రైఫిల్స్ 6, 7.62ఎంఎం ఎస్ఎల్ఆర్ రైఫిల్స్ 4, .303 రైఫిల్ 1, 8ఎంఎం రైఫిల్స్ 4, బోర్‌వెపన్ కాట్రిడ్జెస్ 16, లైవ్ గ్రానెడ్స్ 2, రూ.58,155, నాలుగు వాకిటాకీలు, ఆరు రేడియోలు, 9చార్జబుల్ బ్యాటరీలు, ఆరు పెన్‌డ్రైవ్స్, ఆరు మెమోరి కార్డులు, ఎనిమిది కార్డ్‌డర్స్ ,రెండు కిట్ బ్యాగులు, పార్టీ లిటరేచర్స్ ఇతర సామగ్రి స్వాధీనపరుకున్నామని ఎస్పీ తెలిపారు. పట్టుబడిన 20 మంది మావోయిస్టులపై ఎఫ్ఐఆర్ నమోదు చేశామని, వీరిని రిమాండ్‌కు తరలిస్తామని తెలిపారు. డీవీసీ సభ్యుడిపై రూ.5 లక్షలు, ఏసీఎం సభ్యులు ఒక్కొక్కరిపై రూ.4లక్షలు, పార్టీ సభ్యులు ఒక్కొక్కరిపై రూ. 2లక్షల రివార్డు ఉందన్నారు.

ఎనిమిది మంది మావోయిస్టులు లొంగుబాటు

సీపీఐ మావోయిస్టు పార్టీకి చెందిన ఎనిమిది మంది శనివారం లొంగిపోయారని ఎస్పీ శబరీష్ తెలిపారు. ములుగు జిల్లాలో పోలీసుల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న "పోరుకన్న ఊరుమిన్న, మన ఊరికి తిరిగిరండి" కార్యక్రమం, తెలంగాణ ప్రభుత్వం అనేక ఆదివాసి అభివృద్ధి , సంక్షేమ కార్యక్రమాలగురించి తెలుసుకుని అజ్ఞాతంలో ఉన్న మావోయిస్టులు ప్రశాంతమైన జీవితాన్ని గడిపేందుకు పోలీసుల ఎదుట లొంగిపోయారని జిల్లా ఎస్పీ శబరీష్ తెలిపారు. లొంగిపోయిన వారిలో డివిజన్ సభ్యుడు ఒకరు, పార్టీ సభ్యులు ఆరుగురు, ఒక మిలీషియా సభ్యుడు ఉన్నారని అన్నారు. డీవీసీఎం ర్యాంక్ సభ్యుడికి రూ. 5లక్షలు, ఏసీఎం ర్యాంక్ వారికి రూ.4లక్షలు, పార్టీ సభ్యులకు రూ. ఒక లక్ష రివార్డ్ అందించడం జరుగుతుందని, ప్రస్తుతం లొంగిపోయిన వారికి రూ. 25వేలు వెంటనే అందిస్తున్నామని, త్వరలోనే బ్యాంక్ డీడీల ద్వార బ్యాలెన్స్ అమౌంట్ ఇస్తామన్నారు. కాగా లొంగిపోయిన వారిలో ఏడుగురిని మీడియా ముందు ప్రవేశ పెట్టారు, ఒకరు మీడియా ముందుకు వచ్చేందుకు విముఖత చూపారని ఎస్పీ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏటూరునాగారం ఏఎస్పీ శివమ్ ఉపాధ్యాయ, ములుగు డీఎస్పీ రవీందర్, సీఐలు, ఎస్సైలు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

అకాల వర్షం.. అంతా అస్తవ్యస్తం!

పీపీసీల్లో తడిసిన, కొట్టుకుపోయిన వడ్లు



దేవరాంపల్లిలో కొట్టుకుపోయిన వడ్లను చూపిస్తున్న రైతులు

కాటారం, మే 17(ఆంధ్రజ్యోతి): మండలంలో కురుస్తున్న అకాల వర్షాలతో అంతా అస్తవ్యస్తమవుతున్నది. శుక్రవారం రాత్రి, శనివారం తెల్లవారుజామున కురిసిన వర్షం అన్నదాతల ను ఆగమాగం చేసింది. అకాల వర్షంతో రైతాంగానికి తీవ్ర నష్టం వాటిల్లింది. వానాకాలంలో లాగా భారీ వర్షానికి లోతట్టు ప్రాంతాల్లో వరదనీరు చేరింది. 21.3మి.మీ వర్షం కురియడంతో పంటలు దెబ్బతిన్నాయి. మండలంలోని రేగులగూడెం, దేవరాంపల్లి, ధన్వాడ, శంక రంపల్లి, దామెరకుంట తదితర గ్రామాల్లోని ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో వందలాది క్వింటాళ్ల ధాన్యం తడిశాయి. దేవరాంపల్లి ధాన్యం కొనుగోలు కేంద్రంలో పలువురు రైతులకు చెందిన వడ్లు వరద నీటిలో పల్లపు ప్రాంతాల్లోకి కొట్టుకుపోయి నష్టం వాటిల్లింది. వడ్ల కుప్పలపై పరదాలు, టార్పాలిన్లు కప్పిన గాలులకు ఎగిరిపోయి తడిసిపోతున్నాయని, ప్రభుత్వం కొనుగోలు కేంద్రాల్లో హమాలీలను అధికం చేసి కాంటాల సంఖ్యను పెంచి వడ్లు త్వరగా కొనుగోలు చేయాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు. మరో వైపు ఈదురుగాలులతో

మిగతా 8వ పేజీలో...

బొగతకు జలకళ..

వాజేడు, మే 17 (ఆంధ్రజ్యో తి): తెలంగాణ నయాగార బొగత జల పాతం జలకళను సంతరించుకుంది. గత రెండురోజులుగా కురుస్తున్న అకాల వర్షాలకు ఛత్తీస్‌గఢ్ సరిహద్దు అడువు నుంచి బొగతకు వరదనీరు పోటెత్తడంతో జలధారలతో జలపాతం ఆకట్టుకుంటోంది. బొగత జలపాతం చరిత్రలో మే నెలలో జలధారలు రావడం ఇదే మొదటిసారి అని స్థానికులు ఆశ్చర్యం వ్యక్తంచేస్తున్నారు. జలపాతం సీజన్ జూన్ చివరి వారం నుంచి ప్రారంభం అవుతుందని అటవీశాఖ అధికారులు పేర్కొంటున్నారు.



WANTED TEACHERS

We required the Experienced and English Medium Background Teachers for the following Posts.

VICE - PRINCIPAL	English Or Mathematics (30,000)
HIGH SCHOOL	English, Mathematics (IIT), Biology (Salary : 25,000 to 30,000)
MIDDLE SCHOOL	English, Science (Salary : 20,000 to 25,000)
PRIMARY SCHOOL	English, Social Studies, Hindi, Telugu (Salary : 12,000 to 15,000)
PRE-PRIMARY	Mother Teachers - 4 (Salary : 10,000 to 15,000)
OTHER STAFF	P.E.T.s - 2, Drawing Master - 1 Accountant - 1 (Salary : 12,000 to 15,000)

Date of Interview : 19-05-2025 at 9.00 am to 4.00 pm

Chaitanya Model High School (E/M)
Bhupalapally Road, PARKAL.
Contact No.: 7337069698

WANTED TEACHERS

LITTLE FLOWER, a reputed residential school requires the following posts for the Academic year 2025-2026

TEACHING

Candidates, with depth of Subject Knowledge, proficiency in English with Smart Communication skills required for

High School : ✦ Maths ✦ Physics ✦ Chemistry ✦ Biology ✦ Social ✦ Telugu ✦ English ✦ Hindi
Middle School : ✦ Telugu ✦ English ✦ Maths ✦ Hindi ✦ EVs ✦ Computer
Pre-Primary : ✦ Trained & Experienced female Teachers
IIT Foundation : ✦ Maths ✦ Physics ✦ Chemistry

NON -TEACHING

Other Staff : P.E.T.s, Computer Operator, Wardens, Receptionsit, Cook, Asst.Cook, Aayas, Watchmen, Attenders, Driver & Cleaners

Demo & Interview : 20th & 21st May 2025
Time : 10.00 am to 1.00 pm Venue : School Campus

LITTLE FLOWER HIGH SCHOOL
Kantayapalam Road, Thorrur, Dist : Mahaboobabad
Cell : 9959433394, 9494035557
Mail your Resume to : devender3836@gmail.com

Economy Classified Display COLOUR CLASSIFIED DISPLAY
ఆంధ్రజ్యోతి లో ప్రకటన ఇవ్వండి - అధిక ప్రచారం పొందండి
బ్లాక్ & వైట్ స్క్వేర్ సెం.మీ. Rs.170/-
ప్రతి మంగళ వారం & శుక్ర వారం మాత్రమే కలర్ స్క్వేర్ సెం.మీ. Rs. 220/-
సింగిల్ మరియు డబుల్ కాలమ్స్ మాత్రమే...
వివరాలకు సంప్రదించగలరు
హన్మకొండ : 9985411677, 9985411676,
వరంగల్ : 9985406150, 9985408173
జనగామ : 9866431354, మహబూబాబాద్ : 9985418040
తొర్రూరు : 9985408003 జయశంకర్ : 9985401232

సరస్వతీ పుష్కరంతో రాష్ట్రం సుభిక్షం

వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు


త్రివేణి సంగమంలో పూజలు చేస్తున్న మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

కాళేశ్వర్యం, మే 17 (ఆంధ్రజ్యోతి): కాళేశ్వర క్షేత్రంలోని త్రివేణి సంగమంలోని అంతర్వాహినిగా ఉన్న సరస్వతి నదీ పుష్కరాలలో శనివారం వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పుష్కర స్నానమచరించారు. ఈ సందర్భంగా ఆయన ముక్తీశ్వరాలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా వేదపండితులు స్వామివారి తీర్థ ప్రసాదాలను అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం సరస్వతీ పుష్కరాలను అంగరంగ వైభవంగా నిర్వహిస్తోం దన్నారు. రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని, పాడి పంటలతో వర్ధిల్లాలని స్వామివారిని వేడుకున్నట్లు తెలిపారు. సీఎం రేవంత్‌రెడ్డి అధ్వర్యంలో మొదటి సారి ఈ పుష్కరాలను పెద్ద ఎత్తున నిర్వహిస్తున్నామని, ఏర్పాట్లు ఘనంగా చేశామని, భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పించామన్నారు. మంత్రి శ్రీధర్‌బాబు, జిల్లా అధికారులకు కితాబిచ్చారు. ఆయన వెం ట ఖమ్మం ఎంపీ రామసాయం రఘురామిరెడ్డి, రామగుండం, భూపాలపల్లి ఎమ్మెల్యేలు మక్కల్ సింగ్, గండ్ర సత్యనారయణరావు ఉన్నారు.

పుష్కర స్నానమాచరించిన తపోవనం పీఠాధిపతి

ఆలయంలో మూడోరోజు స్వయంవర పార్వతి, హయగ్రీవ హోమాలు

కాళేశ్వరం, మే 17 (ఆంధ్రజ్యోతి) : సరస్వతీ పుష్కరాల్లో మూడోరోజైన శనివారం తుని తపోవనం పీఠాధిపతి శ్రీసచ్చిదానంద సరస్వతీ స్వామి పుష్కర స్నానమాచరించారు. సరస్వతీ ఘాట్ వద్దకు చేరుకున్న ఆయనకు దేవాదాయ శాఖ అధికారులు స్వాగతం పలికారు. అనంతరం త్రివేణి సంగమంలో ప్రత్యేక పూజలు చేసి పుణ్యస్నానమాచరించి ముక్తీశ్వరాలయానికి రాగా ఆయనకు ఆలయ అధికారులు, అర్చక స్వాములు పూర్ణకుంభ స్వాగతం పలికారు. అనంతరం ఆలయంలో మహారుద్రాభిషేకం, శుభానంద దేవి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా సచ్చిదానంద సరస్వతికి వినాయక స్వామి విగ్రహన్ని బహూకరించారు. కాగా నేడు పుష్పగిరి పీఠాధిపతి అభినవోద్దండ విద్యాశంకర భారతి మహాస్వామి రానున్నారు. సరస్వతీ పుష్కరాల నేపథ్యంలో మూడో రోజు శ్రీకాళేశ్వరాలయంలో స్వయంవర పార్వతి హోమం, శ్రీహయగ్రీవ హోమాలను వేదపండితులు అంగరంగ వైభవంగా నిర్వహించారు. మేదాశక్తి, జ్ఞాపక శక్తి పెరిగేందుకు హయగ్రీవ హోమం, వివాహం కోసం స్వయంవర పార్వతి హోమాలను నిర్వహించినట్లు అర్చకులు తెలిపారు.


ఆలయానికి వస్తున్న సచ్చిదానంద సరస్వతి స్వామి

భక్తజన.. సంగమం

సరస్వతీ పుష్కరాలకు పోటెత్తిన జనం

- వారాంతపు సెలవులతో త్రివేణి సంగమానికి పెరిగిన రద్దీ
- మూడోరోజు లక్ష మందికి పైగా వచ్చినట్టు అంచనా
- పితృదేవతలకు పిండ ప్రదానం చేసిన డిప్యూటీ సీఎం
- పుణ్య స్నానమాచరించిన మంత్రి తుమ్మల
- అర్ధరాత్రి వర్షంతో అతలాకుతలం
- ముక్తీశ్వరుడి దర్శనానికి తప్పని తిప్పలు
- కాళేశ్వరం దారిలో కిలోమీటర్ల మేర ట్రాఫిక్ జామ్



సరస్వతి ఘాట్ వద్ద భక్తుల పుణ్యస్నానాలు, అకాల వర్షంతో చిత్తడిగా మారిన పుష్కరఘాట్ పరిసరాల నుంచి ఎడ్లబండ్లపై భక్తుల రాకపోకలు

భూపాలపల్లి, మే 17 (ఆంధ్రజ్యోతి) : త్రివేణి సంగమం.. భక్తజన సంద్రమైంది. రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా తొలిసారిగా నిర్వహిస్తున్న సరస్వతీ పుష్కరాలకు మూడో రోజు భక్తజనం పోటెత్తారు. 'నమామీ సరస్వతీ మాత.. హర హర మహదేవ' అన్న నామకీర్తనలతో కాళేశ్వరం పరవశించింది. వారాంతపు సెలవులు రావడంతో శనివారం భక్తుల సంఖ్య ఊహించని స్థాయిలో పెరిగింది. వెరసి కాళేశ్వర పరిసరాలు వేలాది వాహనాలతో కిక్కిరిసి పోయాయి. ఇక మూడోరోజైన శనివారం సుమారు లక్ష మందికి పైగా భక్తులు పుణ్యస్నానాలచరించారు. పోలీసులు ముందస్తు చర్యలు తీసుకోకపోవడంతో భక్తులు తీవ్ర ఇబ్బందులు పడాల్సి వచ్చింది.

అకాల వర్షంతో సతమతం


శుక్రవారం అర్ధరాత్రి భారీ వర్షం కురవడంతో కాళేశ్వర పరిసరాలన్నీ చిత్తడిగా మారి పార్కింగ్ పాయింట్లు నిరుపయోగంగా మారాయి. దీంతో మహదేవపూర్ నుంచి కాళేశ్వరం వచ్చే దారిలో సుమారు ఏడు కిలోమీటర్ల మేర ట్రాఫిక్ జాం ఏర్పడింది. అయినప్పటికి భక్తులు కాలినడకన పుష్కరఘాట్లకు చేరుకుని పుణ్యస్నానాలు ఆచరించారు. సరస్వతీ పుష్కరఘాట్ సమీపంలో ఏర్పాటు చేసిన టెంట్ సిటీలో కొన్ని గదులు స్వల్పంగా ఒరిగాయి. గాలి తీవ్రతకు భక్తుల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన టెంట్లు, చలువ పందిళ్లు ఎక్కడిక్కడ కూలిపోయాయి. దేవాదాయశాఖ, రాజకీయ పార్టీల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన భారీ కటౌట్లు నేలమట్టమయ్యాయి. ఫ్లెక్సీలు ఎక్కడిక్కడ చిరిగిపోయాయి. శనివారం ఉదయం నుండి అధికార యంత్రాంగం దిద్దుబాటు చర్యలు చేపట్టినా భక్తుల సంఖ్య పెరగడంతో అందుబాటులోకి రాలేదు. సాయంత్రం వరకు టెంట్ల పునురుద్ధరణ పూర్తయ్యింది. విద్యుత్ లైన్లు సైతం నేలకొరగగా ఉదయం పది గంటల వరకు పునరుద్ధరించారు.

ఏడు కిలోమీటర్ల మేర నిలిచిన వాహనాలు



శనివారం పుష్కరాలకు భక్తుల తాకిడి పెరగడంతో మహదేవపూర్-కాళేశ్వరం మధ్యలో సుమారు 7కిలో మీటర్ల మేర వాహనాలు నిలిచిపోయాయి. ఊహించని స్థాయిలో వాహనాలు రావడం, ట్రాఫిక్‌జాం కావడంతో భూపాలపల్లి కలెక్టర్ రాహుల్ శర్మ, ఎస్పీ కిరణ్ ఖరే సిబ్బందికి బదులుగా తామే స్వయంగా వెళ్లి ట్రాఫిక్‌ను క్లియర్ చేసేందుకు యత్నించారు. ఆ తర్వాత సిబ్బందిని ఏర్పాటు చేసి ట్రాఫిక్‌ను నియంత్రించారు.

సమన్వయం కుదిరేదెప్పుడు ?



సరస్వతీ పుష్కరాలు ప్రారంభమై మూడు రోజులు గడిచిన ప్రధాన శాఖల్లో సమన్వయం కుదరడం లేదు. దేవాదాయ, పోలీసు శాఖలతో పాటు పలు శాఖల్లో ఈలోపం స్పష్టంగా కనిపిస్తోంది. ప్రధానంగా దేవాదాయ శాఖ అధికారులు ఇతర ఏ శాఖకు సహకరించడం లేదనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. కొందరు పోలీసు అధికారులతో పాటు పలు శాఖలకు చెందిన అధికారులు దేవాదాయ శాఖ అధికారుల తీరుపై ఆగ్రహంగా ఉన్నారు. పోలీస్ శాఖతో పాటు ఇతర శాఖల్లోనూ ఉన్నతాధికారుల ఆదేశాలను కింది స్థాయి సిబ్బంది బేఖాతరు చేయడంతోనే సమస్యలు ఉత్పన్నమవుతున్నాయనే విమర్శలు వినిపిస్తున్నాయి. అటు ఆలయంలో పనిచేసే అర్చకులను పదే పదే పోలీస్ శాఖ అధికారులు బయటకు పంపడం చర్చనీయాంశంగా మారుతోంది. ఈ విషయంలో జిల్లా అధికార యంత్రాంగాన్నే ఆలయ అధికారి ఒకరు తప్పుదోవ పట్టిస్తున్నారనే చర్చ నడుస్తోంది. ఇప్పటికైన అధికార యంత్రాంగం దిద్దుబాటు చర్యలు చేపడితే మిగతా రోజుల్లోనైన ఈసమస్యలను అధిగమించే అవకాశాలున్నాయి. ఆలయ ఆవరణతో పాటు పుష్కరఘాట్‌ల వద్ద చిన్న చిన్న సమస్యలు తలెత్తిన వాటిని పరిష్కరించలేని విధంగా యంత్రాంగం పనిచేస్తుందనే విమర్శలు వస్తున్నాయి.

కరువైన మౌలిక వసతులు

సరస్వతీ పుష్కర ఘాట్ వద్ద త్రివేణి సంగమంలో కనీస మౌలిక వసతులు కరువయ్యాయి. తాగునీరు లేకపోవడంతో పాటు మరుగుదొడ్లు అందుబాటులో లేకపోవడంతో మహిళలు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. హడావుడితో ఏర్పాటు చేసిన తాత్కాలిక మరుగుదొడ్లకు డోర్లు సరిగా లేకపోవడంతో ఉన్నా లేని చందమైంది. అధికారుల పర్యవేక్షణ కొరవడటంతో మంచినీరు, శీతల పానియాల ధరలు అమాంతం పెంచేశారు. ఒక్క రూపాయి ఉన్న వాటర్ ప్యాకెట్‌ను ఐదు రూపాయలకు విక్రయిస్తుండటం ఇందుకు నిదర్శనం.

పుష్కరాలకు వీఐపీల తాకిడి

మూడోరోజు పుష్కరాలకు వీఐపీల తాకిడి కూడా పెరిగింది. ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పుణ్యస్నానాలాచరించారు. వీరితో పాటు ఎమ్మెల్యేలు గండ్ర సత్యనారాయణ రావు, ఠాకూర్ మక్కాన్ సింగ్ తదితరులు కూడా ఉన్నారు. అంతకుముందు ఉపముఖ్యమంత్రి భట్టి తన సోదరుడితో కలిసి త్రివేణి సంగమం వద్ద తమ పితృదేవతలకు పిండ ప్రదానాలు చేశారు. అనంతరం ఆలయంలో కాలసర్పదోష నివారణ పూజలు చేయించుకున్నారు. అనంతరం ఉపముఖ్యమంత్రి, వ్యవసాయశాఖ మంత్రి మీడియాతో మాట్లాడారు. రాష్ట్రం పాడిపంటలతో ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు. కాళేశ్వరాలయంలో వారు మీడియాతో మాట్లాడుతూ రాష్ట్రంలో నదులు సక్రమంగా పారుతూ పంటలతో విరాజిల్లాలని ఆర్థికంగా, రాజకీయంగా, సామాజికంగా రాష్ట్రం ప్రపంచంతో పోటీపడే స్థాయికి ఎదగాలని అమ్మవారిని కోరుకున్నట్లు తెలిపారు. మంత్రి శ్రీధర్‌బాబు దగ్గరుండి పుష్కర ఏర్పాట్లను పర్యవేక్షించారని ప్రశంసించారు. మంచి మనసుతో అమ్మవారిని కోరుకుంటే అన్ని సిద్ధిస్తాయని, అమ్మ చల్లని చూపు ప్రజలపై ఉంటుందని, పుష్కర స్నానంతో సకల పాపాలు తొలగుతాయన్నారు. పుష్కరాలకొచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అధికార యంత్రాంగం మంచి సదుపాయాలు కల్పించిందని కితాబిచ్చారు.


అధికారులకు సూచనలిస్తున్న మంత్రి శ్రీధర్‌బాబు


చిన్నారికి స్నానం


సెల్ఫీ తీసుకుంటున్న కుటుంబం


పితృదేవతలకు సామూహిక పిండ ప్రదానాలు


కాళేశ్వరానికి వచ్చే దారిలో ట్రాఫిక్ జామ్ కావడంతో నడుచుకుంటూ వస్తున్న భక్తులు

ఆంధ్రజ్యోతి Sunday Classifieds

WANTED
★ Wated Teachers to Teach Pre-Primary, Primary, all Sub 6th to10th all sub; VP(Eng), Eng fluency is must, wardens F/M, Cooks AVSHS, Dharmaram, Wgl. Contact : 9848672108, 9848181976
AJW-237370

WANTED
★ Wanted Male Only Senior Accountant, Civil Engineer and marketing Executives, min 2 to 4 yrs Exp. Cont : Sai Manikanta Infra Projects. Drop Your Resume Only on Whatsapp No. 7330891166, 7670956668
AJW-14796

WANTED
★ Wanted Auditor, Business Development Executives, Accountant, Quality Manager, Gas Plant Technician, A/c Technician, Recepetionists internal Sercurity. Cont : 9949499959, 7337222112.
AJW-15663

WANTED
★ Accadamic Principal/Principal VI to X Physics & Biology Nursery to V all Sub, English Fluency is Must . PET, Wadens M/F. Ghanpur (Stn). Contact : 9849257783, 9989122218
AJW-6620

WANTED
★ Wanted Sales Girls and boys to work at A1 Prasanna Opticals Vijaya Talkies road, Hnk. interested Persons can Contact : 9390117824
AJW-237369

WANTED TEACHERS
★ Wanted Teachers to Teach all Subjects From Nur-X Class. Candidates must be Experienced & English Background, Ratnam High School, Rangasaipet, Wgl. Cell.No : 9441412898
AJW-237367

WANTED TEACHERS
★ Wanted Teachers VI to X Class Telugu, Hindi, Biology, 1st to 5th Class Maths, Social, Science, English . Note : Salary Negotiable. Bus Facility Available, Kadipikonda, Kazipet. Contact : 7801025165
AJW-237312

WANTED
★ మా వద్ద తోటపని, ఇంటిపని చేయుటకు, సుమారుగా 50 సం॥ల వయస్సుగల వారు కావలెను. మంచి జీతము, వసతి కల్పించబడును. సం॥ప్ర॥ 9492821341
AJW-237363

WANTED
★ Good Communication Skills, కలిగిన Nursing Staff & Graduates Resume తీసుకొని శ్రీనివాస పినాకిల్ హాస్పటల్‌ను సంప్రదించండి.
AJW-237227

WANTED
★ ఆదిత్య ఐటీఐ స్టేషన్ ఘన్పూర్‌లో Electrical Trade Insructor, Quli : B.Tech EEE/ Diploma EEE కానీ చేసిన వారు అర్జెంట్ రిక్రూట్మెంట్ కలదు, ఆసక్తి కలవారు. ఈ క్రింది ఫోన్ నెంబర్ లో సం॥ప్ర॥ 9391180737 / 8374650070
AJW-237028

WANTED
★ విక్టోరియా బార్‌లో పనిచేయుటకు, క్లీనర్స్, వెయిటర్ కావలను. సంప్రదించగలరు :9703267680
AJW-237365

కమర్షియల్ షెటర్స్ అమ్మబడును
హనుమకొండ పోలీస్ హెడ్ క్వార్టర్స్ ఎదురుగా, కిషన్‌పుర, GMR & GS Complex, పై అంతస్తులో 3892 Sft.తో రోడ్ సైడ్ ఉన్న కమర్షియల్ షట్టర్స్ (నెలకు 60,000 కిరాయి వచ్చును) బ్యాంకుకు, కార్పొరేట్ ఆఫీస్‌కు, ఇన్సూరెన్స్ కంపెనీ, చిట్ ఫండ్స్‌కు అనుకూలం.
సెల్: 8341211100

WANTED
★ హస్పిటల్‌లో పనిచేయడానికి అనుభవం గల వాచ్‌మెన్ (భార్య మరియు భర్త) కావలెను. రూమ్ మరియు జీతం : 10వేలు ఇవ్వబడును. సం॥ప్ర॥ 8341984898, 9849029659
AJW-4091

WANTED
★ హనుమకొండ లోకల్ లోని మా సంస్థ యందు పనిచేయుటకు 3 వీలర్ బ్యాచ్ డ్రైవర్ మరియు సప్లై బాయ్ కావలెను. మంచి వేతనం ఇవ్వబడును. సం.ప్ర॥9666717040
AJM-13465

WANTED
★ B.Sc నర్సింగ్ & GNM సిస్టర్స్, EMT and అనెస్తీషియా టెక్నీషియన్లు, సిస్టమ్ ఆపరేటర్లు, వార్డ్ బాయ్స్, ఆయాలు కావలెను. సం॥ప్ర॥ 9703377036, 7702686277
AJW-7656

WANTED
★ పవన్ ఎలక్ట్రికల్ షాపులో పనిచేయడానికి అర్జెంట్‌గా వర్కర్ కావలెను. డిమార్ట్ పక్కన అధాలత్ హన్మకొండ. సెల్.నెం : 9032875606
AJW-6607

WANTED
★ గ్రామీణం నాచురల్ ప్రోడక్ట్స్ టూసేల్ చేయుటకు మరియు స్టాల్‌లో సేల్ చేయుటకు ఆసక్తి ఉన్న మహిళ కావలెను. సం॥ప్ర॥ 8341679680
AJW-237320

సెక్యూరిటీ గార్డ్స్ కావలెను
★ వర్ధన్నపేట, మహబూబాద్, నర్సంపేట్, ములుగు, చేర్యాల, జనగాం, వరంగల్, హంటర్ రోడ్, పాలకుర్తి, మంగపేట్, భూపాలపల్లి ఏరియాలో సెక్యూరిటీ ఫీల్డ్ ఆఫీసర్, సెక్యూరిటీ సూపర్‌వైజర్స్ Female TeleCallers కావలెను. మంచి వేతనం ఇవ్వబడును. సం॥ప్ర॥ 7386322260, 9100725914
AJW-234366

PLOT FOR SALE
★ హన్మకొండ రెడ్డికాలని, కుమార్‌పల్లి, సుధానగర్, రాంనగర్‌లో Open Plots మరియు ఇండ్లు అమ్మకానికి కలవు. సం॥ప్ర॥ 7396946530
AJW-237139

PLOT FOR SALE
★ వరంగల్ నర్సంపేట రోడ్‌కి 8KM దూరంలో లక్ష్మీపురం గ్రామంలో కాదకనాథ్ ఫామ్‌లో 120 గజాల 6,00,000/- కే ఇస్తూ ప్రతి నెల ఆదాయం కొన్న వారికీ 6000 చొప్పున 100 నెలలు ఇవ్వబడును. 2,00,000/- డౌన్‌పేమెంట్ తో సులభవాయిదాల పద్ధతిలో ఫ్లాట్ సొంతం చేసుకొనే అవకాశం. సం॥ప్ర॥ 9160127942
AJW-7655

HOUSE FOR SALE
★ హన్మకొండ, గోపాలపూర్, విజయనగర్ కాలనీ, రోడ్ నెం-2 సందీప్ సూపర్ మార్కెట్ ఎదురుగా 2 BHK, 300 Sq.Yds ఇల్లు అమ్మబడును. సం॥ప్ర॥ 7702527759
AJW-237319

3+2 స్కీం కలదు

HOUSE FOR SALE
★ వరంగల్ కీమాబాద్ దసర రోడ్ సెంటర్లో ఇల్లు 266 గజాలది మరియు కీమాబాద్ మెస్‌రోడ్ కీర్తిబార్ దగ్గర E/F22 గజాల షెట్టర్ అమ్మబడును మరియు హన్మకొండ లో ఇండ్లు రెంటుకు ఇవ్వబడును. సం॥ప్ర॥ 9182772104, 9949892920
AJW-237360

HOUSE FOR SALE
★ KU'X' Road, Tata Motors Dream Land ఫంక్షన్ హాల్ ఎదురుగా, అక్షర కాలని మేయిన్ రోడ్‌కు 200 చ॥గ॥లలో G+2 నూతనంగా నిర్మించబడుతున్న, అన్ని వసుతులు గల ఇండిపెండెంట్ ఇల్లు అమ్మబడును. సం॥ప్ర॥ 9849007864
AJW-217398

KUDA అప్రూవ్డ్ ఫ్లాట్స్
★ KUDA అప్రూవ్డ్ లే-అవుట్ రెసిడెన్షియాల్ ఫ్లాట్స్ ఎడ్యుకూషన్ కారిడార్ ఎల్కతుర్తి NH-563 ఫేసింగ్ ప్రపోస్డ్ IIIT క్యాంపస్, సబ్ కోర్టు ప్రక్కన అభివృద్ధి చేయబడిన వెంచర్‌లో ఈరోజు బుక్ చేసుకోండి మంచి ఇన్వెస్ట్మెంట్, వెంటనే ఇల్లు కట్టు కోవడానికి వివరలకు సం॥ప్ర॥ 9949732488.
AJW-6621

SHOP FOR SALE
★ Shutter for Sale at Shapurji Complex, Ground Floor, Shop No-18, 360 Sft 12x30 Size East Face, Opp : Police Station, Kazipet. Contact : 9000935789
AJW-237351

LAND FOR SALE
★ ధర్మసాగర్, బంజర్‌పల్లి శివారులో చుట్టు ఫెన్సింగ్, ముందు వాల్ గేట్ కలిగిన 1 ఎకరం 20గుంటల భూమి అమ్మబడును నో బ్రోకర్స్. సం॥ప్ర॥ 9849359714, 6309306757
AJW-237136

OPTICAL SHOP FOR SALE
★ Well Maintained and Good Running Optical shop for sale in Hanamkonda. Contact : 9515456078
AJW-237369

ల్యాండ్స్ అమ్మబడును
★ ఉమ్మడి వరంగల్ జిల్లాలో హైవే ప్రక్కన గ్రామాల్లో 30 లక్షల నుండి 1 కోటి పైన వరకు రిజిస్ట్రేషన్ పట్టా పాస్ బుక్ గల వ్యవసాయ భూములు అమ్మకానికి కలవు. సం॥ప్ర॥8328060122
AJW-237306

కమర్షియల్ ఫ్లాట్లు అమ్మబడును
★ Wgl మండిబజార్, జెండాల చెట్టు దగ్గర, H.No : 14-4-177, 178 గల 300 చ॥గ॥ కమర్షియల్ ప్లాటు అమ్మబడును. సంప్రదించండి సెల్.నెం. 9849140315
AJW-511

పాఠకులకు ముఖ్య గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏ విధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా/ఇతరత్రా నమ్మించబడిన /క్లెయిమ్స్‌కు, చట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటనదారులతో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు. పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు.
మేనేజర్ - ఏడివిటి

TO - LET
★ #1-7-1589 శ్రీనివాసనగర్, కాళోజీ కళాక్షేత్రం వెనకాల, హనుమాన్ టెంపుల్ ఎదురుగా 1st floor 2BHK for family, Rent Rs.8,500/- 24/7 Water & అన్ని వసతులు కలిగిన ఇల్లు కిరాయికి ఇవ్వబడును. సం॥ప్ర॥ 9395561655
AJW-237138

TOLET / COMMERCIAL
★ Hanamkonda, Circuit House Main Raod, Above Appllo Pharmacy 1350 Sq.ft space for rent. Suitable for Office/ Commercial : Contact : 9618347751
AJW-4082

CHANGED OF NAME
★ I, SUKARNA DEVI BAKKI (Old Name), H.No: 2-4-1167, Gokul Nagar, Hanumakonda, T.G., I Have Changed my Name from SUKARNA DEVI BAKKI to VIJAYALAXMI GAJA (New Name), W/o. SHIVAMURTHY GAJA in all my Records.
AJW-237321

CHANGED OF NAME
★ I, LOHITHA SABHASANI (Old Name), H.No : 5-9-166, Sikhwada, Kishnapura, Hanumakonda, T.G., I Have Chnaged my name from LOHITHA SABHASANI to LOHITHA REDDY SABHASANI (New Name), W/o. VARUN REDDY CHINTHALAPANI in all my Records.
AJW-237321

CHANGED OF NAME
★ I, SRIRAMULU MERGU (Old Name), H.No: 11-28-259, Balaji Nagar, Warangal, T.G., I have Changed my Name from SRIRAMULU MERGU to SRIRAMULU MERUGU (New Name) S/o. NAGAMALLU MERUGU in all my Records
AJW-237321

TUITIONS
★ Diploma, B. Tech & Degree (Regular/ Supply) Students. Advance Classes for B. Tech, Inter, Home Tuition also Available Kaleshwari Institute, Wgl. cell : 8125080314, 9032857572.
AJW-237316

ప్రకటనల కొరకు సంప్రదించండి
హన్మకొండ
9985400013
8978510273
9985411677
9985411676
వరంగల్
9985406150
9985408173
జనగామ
9866431354
మహబూబాబాద్
9985418040
తొర్రూర్
9985418040
నర్సంపేట
9985418040
భూపాలపల్లి
9985401232
పరకాల
9985401232

'ఫ్రీ' బస్సుతో పెరిగిన మహిళల రాక

కాళేశ్వరం, మే 17 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వం మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించడంతో తెలంగాణ నలుమూలల నుంచి మహిళలు అధిక సంఖ్యలో పుష్కరాలకు తరలొస్తున్నారు. సరస్వతీ పుష్కరాలకు అధిక మొత్తంలో బస్సులు నడుపుతున్న ప్రభుత్వం.. మహిళలకు ఉచిత ప్రయాణం అని ప్రకటించడంతో మహిళల రాక పెరుగుతోంది.


కాళేశ్వరం బస్టాండ్‌లో బస్సు కోసం వేచి చూస్తున్న మహిళలు

వైభవంగా నవరత్న హారతి

కాళేశ్వరం, మే 17 (ఆంధ్రజ్యోతి): కాళేశ్వర త్రివేణి సంగమంలో సరస్వతీ పుష్కరాలను పురస్కరించుకుని శనివారం రాత్రి 8 గంటలకు ఏడుగురు కాశీపండితులు నవరత్న హారతీ వైభవోపేతంగా నిర్వహించారు. సమాజ హితం కోసం పలురకాలుగా దోహదపడే విధంగా నవరత్న హారతులను 12రోజుల పాటు ఘనంగా నిర్వహించడానికి దేవదాయశాఖ అధికారులు ఏర్పాట్లు చేశారు. ఆధ్యాత్మిక సంగీతంతో ఓంకార, నాగ, పంచ, సూర్య, చంద్ర, నంది, సింహ, కుంభ, నక్షత్ర హారతులతో కూడిన నవరత్న హారతిని పండితులు కనుల పండువగా నిర్వహించారు. సుమారు గంటపాటు నిర్వహించిన నవరత్న హరతీ కార్యక్రమంలో కలెక్టర్ రాహుల్ శర్మ, ఎస్పీ కిరణ్ ఖరే, కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం దంపతులు, తదితరులు పాల్గొన్నారు.

ప్రయాణికులకు అందుబాటులో మరిన్ని బస్సులు

అన్ని డిపోల నుంచి వేల సంఖ్యలో కాళేశ్వరానికి సర్వీసులు

హనుమకొండ టౌన్, మే 17 (ఆంధ్రజ్యోతి): కాళేశ్వరంలో ఈ నెల 15 నుంచి ప్రారంభమైన సరస్వతీ పుష్కరాలకు పుణ్యస్నానాలకు వెళ్లే ప్రయాణికుల కోసం వరంగల్ రీజినల్ పరిధిలో ఆర్టీసీ అధికారులు బస్‌స్టేషన్లలో ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ఇప్పటికే హనుమకొండ బస్టాండ్ నుంచి కాళేశ్వరం వరకు 15న గురువారం రోజున 64 బస్సు సర్వీస్‌లను నడపగా 2,777 మంది ప్రయాణించారన్నారు. శుక్రవారం 84 బస్సు సర్వీసులు నడపగా 3,288 మంది ప్రయాణం చేసినట్లు తెలిపారు. శనివారం 98 బస్సు సర్వీసుల్లో 4,300మందికి పైగా ప్రయాణికులు కాళేశ్వరం తరలివెళ్లినట్లు ఆర్టీసీ అధికారులు తెలిపారు. ప్రయాణికులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా ఎప్పటికప్పుడు బస్సు సర్వీస్‌లను ఏర్పాటు చేసి సురక్షితంగా వారి గమ్యస్థానాలకు చేరుస్తున్నట్లు వరంగల్ రీజినల్ మేనేజర్ డి.విజయభాను తెలిపారు. హనుమకొండ బస్టాండ్ నుంచి నాన్ స్టాప్ బస్సులతో ప్రయాణికులకు బస్సు సర్వీసులను అందుబాటులో ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అలాగే సరస్వతీ పుష్కరాలను పురస్కరించుకొని హనుమకొండ బస్టాండ్‌లో ప్రయాణికుల రద్దీతో బస్టాండ్ ప్రాంగణం కిక్కిరిసిపోతోంది. ఎలాంటి ఘటనలు చోటు చేసుకోకుండా ఆర్టీసీ సెక్యూరిటీ అధికారులు, పోలీసు సిబ్బంది, షీటీమ్స్, ఏఆర్ పోలీసు సిబ్బందితో నిఘా ఏర్పాటు చేశారు. ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉంటూ బస్టాండ్ పరిసరాలను పరిశీలిస్తున్నట్లు ఆర్ఎం తెలిపారు.

ట్రాఫిక్ విధుల్లో కలెక్టర్, ఎస్పీ


ట్రాఫిక్‌ను క్లియర్ చేయించడానికి బైక్‌పై వెళ్తున్న కలెక్టర్, ఎస్పీ

కాళేశ్వరం, మే 17 (ఆంధ్రజ్యోతి) : పుష్కరాల మూడో రోజైన శనివారం భక్తుల తాకిడి పెరగడంతో భారీగా ట్రాఫిక్ జామ్ అయ్యింది. అన్నారం క్రాస్ నుంచి కాళేశ్వరం వరకు 7 కిలోమీటర్ల మేర వాహనాలు నిలిచి పోవడం, సమస్య జటిలం కావడం తో కలెక్టర్ రాహుల్‌శర్మ, ఎస్పీ కిరణ్ ఖరే రంగంలోకి దిగారు. వారే స్వయంగా బైక్‌పై వెళ్లి ట్రాఫిక్‌ను క్లియర్ చేసేందుకు యత్నించారు. వారాంతం కావడంతో భారీగా భక్తులు తరలివస్తారన్న అంచనాలున్నా అధికారులు సరిపడా పోలీస్ సిబ్బందిని నియమించకపోవడంతో భారీగా ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. దీంతో కలెక్టర్, ఎస్పీ తప్పనిపరిస్థితుల్లో ట్రాఫిక్ విధుల్లోకి దిగాల్సి వచ్చింది.

పుష్కరాల్లోనూ 'బేటీ బచావో.. బేటీ పడావో'

కాళేశ్వరం, మే 17 (ఆంధ్రజ్యోతి): సరస్వతి పుష్కరాల్లో వివిధ శాఖల ఆధ్వర్యంలో ప్రజాహిత, అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై అవగాహన, ప్రచార కార్యక్రమాలు చేపట్టి సేవలందిస్తున్నారు. మహిళా శిశు సంక్షేమ శాఖ, బాలల పరిరక్షణ విభాగం, పోషణ్ అభియాన్ తదితర విభాగాలతో స్టాల్‌ను ఏర్పాటు చేశారు. చిన్నారులు ఆడుకోవడానికి ఆటవస్తువుల ఏర్పాటు, పోషకాహారం పదార్థాలు ఏర్పాటు చేశారు. బేటీ పడావో.బేటీ బచావో.. కార్యక్రమంలో భాగంగా 'సెల్ఫీ విత్ డాటర్' పేరిట కూతుళ్లతో ఫోటోలు దిగడానికి ఏర్పాట్లు చేసినట్లు సీడీపీవో రాధిక తెలిపారు.



'సెల్ఫీ విత్ డాటర్' పాయింట్ వద్ద దంపతులు, అధికారులు

పాక్‌కు సైనిక రహస్యాలు

(మొదటి పేజీ తరువాయి)



జ్యోతి మల్హోత్రా

అక్కడి ఎలక్ట్రానిక్ సెన్సార్లను చిత్రీకరించి వాట్సాప్, టెలిగ్రామ్‌ల ద్వారా పాక్ ఏజెంట్లకు చేరవేసిందని పేర్కొన్నారు. ఈ కేసులో జ్యోతి మల్హోత్రాని శనివారం అరెస్టు చేయగా న్యాయస్థానం ఐదు రోజుల రిమాండ్ విధించింది.

ఇలా పట్టేశారు...

చిత్రీకరించిన సైనికపరంగా సున్నితమైన వీడియోల ఫుటేజీ మొత్తాన్ని ఆమె వెంటనే పాక్ హై కమిషన్ కార్యాలయం నుంచి భారత్ బహిష్కరించిన ఉద్యోగి అహ్‌సాన్ ఉర్ రహీమ్ అలియాస్ డానిష్ నంబరుకు పంపిస్తోందని హరియాణా-పంజాబ్ సైబర్ సెల్ పోలీసులు గుర్తించారు. పోలీసులు అరెస్టు చేసిన మరో ఐదుగురి వద్దా ఆ నెంబరును గుర్తించారు. 'ఆపరేషన్ గోస్ట్ సిమ్' పేరిట చేసిన పరిశోధనలో వీరందరిని గుర్తించి అధికారిక రహస్యాలు అక్రమంగా చేరవేసిన కేసులో అరెస్టు చేశారు.


ఇఫ్తార్ విందులో...

మల్హోత్రా గత ఏడాది మార్చిలో పోస్ట్ చేసిన ఓ వీడియోలో ఢిల్లీలోని పాక్ హై కమిషన్ కార్యాలయంలో ఇఫ్తార్ విందు కార్యక్రమం కనిపిస్తోంది. ఇందులో అక్కడి ఏర్పాట్లను ఆమె ఎంతో మెచ్చుకున్నారు. పాకిస్థాన్ మరెన్నోసార్లు వెళ్లాలని ఆకాంక్ష వ్యక్తం చేశారు. పాక్ హై కమిషన్ ఉద్యోగి డానిష్‌తో సంభాషిస్తూ ఆమె ఆ వీడియోలో కనిపించారు. గతంలో తాము కలుసుకున్న సందర్భాలనూ ప్రస్తావించారు. అతడి భార్యతోనూ చనువుగా మాట్లాడారు. సాధారణ పరిచయాన్ని మించిన సన్నిహితత్వం వారి మధ్య కనిపించింది. కాగా జ్యోతి మల్హోత్రాతో పాటు మరో ఇద్దరు మహిళలు, ముగ్గురు యువకులను హరియాణా పోలీసులు ఈ కేసులో అరెస్టు చేశారు. వీరి నెట్‌వర్క్ హరియాణా, పంజాబ్ రాష్ట్రాలతోపాటు ఉత్తర భారతమంతా విస్తరించినట్లు భావిస్తున్నారు. 'ట్రావెల్ విత్ జో' పేరిట యూట్యూబ్ చానల్ నడుపుతోన్న జ్యోతి మల్హోత్రా 2023లో పాకిస్థాన్‌కు వెళ్లింది. ఆ సమయంలో ఢిల్లీలోని పాకిస్థాన్ హై కమిషన్ కార్యాలయంలో పనిచేసే డానిష్ ఆమెకు పరిచయమయ్యాడు. ఇతడు జ్యోతికి పలువురు పాకిస్థాన్ ఏజెంట్లను పరిచయం చేశాడు. వాట్సాప్, టెలిగ్రామ్, స్నాప్‌చాట్‌ల ద్వారా జ్యోతి వారితో టచ్‌లో ఉంది. షకీర్ అలియాస్ రాణా షహబాజ్ అనే పాక్ ఏజెంట్ వారిలో ఒకడు. అతడి నంబరును జాట్ రణ్‌ధావా పేరుతో జ్యోతి సేవ్ చేసుకుంది. సామాజిక మాధ్యమాల్లో పాక్ గురించి మంచిగా ప్రచారం చేసేందుకు ఈమెను ఉపయోగించుకున్నట్లు పోలీసులు గుర్తించారు. ఒక పాక్ ఏజెంట్‌కు బాగా దగ్గరయిన జ్యోతి అతడితో ఇండోనేషియా పర్యటనకూ వెళ్లింది. కాగా డానిష్‌ను ఈ నెల 13న కేంద్రం అవాంఛనీయ వ్యక్తిగా ప్రకటించి దేశం విడిచి వెళ్లాల్సిందిగా ఆదేశించింది. జ్యోతితో పాటు పంజాబ్‌లోని మలేర్‌కోట్లకు చెందిన మరో వితంతు మహిళ గుజాల(32) కూడా ఈ కేసులో కీలక నిందితురాలు. వీసా కోసం ఈ ఏడాది ఫిబ్రవరిలో పాక్ హై కమిషన్ కార్యాలయానికి వెళ్లిన ఆమెకు డానిష్ పరిచయమయ్యాడు. అతడితో తరచూ మాట్లాడుతూ ఉండేది. పెళ్లి చేసుకుంటానని డానిష్ ఆమెకు దగ్గర అయ్యాడు. ఏప్రిల్ 23న గుజాల మలేర్‌కోట్లకే చెందిన వితంతు మహిళ బాను నస్రీనను పాక్ హై కమిషన్ కార్యాలయానికి తీసుకువెళ్లగా డానిష్ ఆమెకు మరుసటి రోజే పాక్ వీసా ఇప్పించాడు. కాగా ఈ కేసులో అరెస్టయిన మరో ముగ్గురు వ్యక్తులు మలేర్‌కోట్లకు చెందిన యమీన్ మహమ్మద్, పటియాలలోని ఖల్సా కళాశాల విద్యార్థి దేవిందర్ సింగ్ ధిల్లాన్, నుహ్‌కు చెందిన అర్మాన్. యమీన్ డానిష్‌తో కలిసి ఆర్థిక, వీసా జారీ వ్యవహారాలు నడిపాడు. ధిల్లాన్ మే 12న తన ఫేస్‌బుక్ ఖాతాలో గన్, పిస్టల్ చిత్రాలను పోస్ట్ చేశాడు. దీంతో అతడిని అరెస్టు చేసిన పోలీసులు పలు కీలక వివరాలు రాబట్టారు. గత ఏడాది నవంబరులో కర్తార్‌పూర్ కారిడార్ ద్వారా పాక్ వెళ్లిన అతడు అక్కడ ఐఎస్ఐ ఏజెంట్లకు భారత్‌కు సంబంధించిన సున్నిత సమాచారాన్ని అందజేశానని వెల్లడించాడు. అందుకు తనకు పెద్దమొత్తంలో డబ్బు ముట్టిందని చెప్పాడు. పటియాల కంటోన్మెంట్ వీడియోలూ ఇతడు పాక్‌కు పంపినట్లు గుర్తించారు. అర్మాన్ సిమ్ కార్డులు సమకూర్చడం, డబ్బు పంపిణీ వ్యవహారాలు చేశాడు. అంతేగాక పాక్ ఏజెంట్ల సూచనల మేరకు డిఫెన్స్ ఎక్స్‌పో-2025ని కూడా సందర్శించాడు. కాగా నిందితులంతా తమ నేరాలను అంగీకరించారు. పాక్ ఏజెంట్లు సమాజంలో మతపరంగా, సామాజికంగా సున్నిత మనస్తత్వం గలవారిని గుర్తించి డబ్బు, ప్రేమ, పెళ్లి పేరిట వలలో వేసుకుంటున్నారని పోలీసులు తెలిపారు.

పాలస్తీనా ప్రజలంతా లిబియాకు?

వాషింగ్టన్, మే 17: ఇజ్రాయెల్ దాడుల్లో కకావికలమైన గాజా ప్రాంతం నుంచి పాలస్తీనీయులను ఖాళీ చేయించేందుకు అమెరికా అధ్యక్షుడు ట్రంప్ యంత్రాంగం కసరత్తు చేస్తున్నట్టు సమాచారం. సుమారు పది లక్షల మంది పాలస్తీనా ప్రజలను శాశ్వతంగా లిబియాకు తరలించనున్నట్టుగా అమెరికా అధికార వర్గాలను ఉటంకిస్తూ.. ఎన్‌బీసీ న్యూస్ కథనాన్ని ప్రచురించింది. దీనికి సంబంధించి లిబియా ప్రభుత్వంతో అమెరికా సీనియర్ అధికారులు చర్చలు జరుపుతున్నారని పేర్కొంది. పాలస్తీనా ప్రజల తరలింపునకు బదులుగా అమెరికా ఫ్రీజ్ చేసిన వేల కోట్ల రూపాయల లిబియా నిధులను విడుదల చేస్తామని ప్రతిపాదించినట్టు తెలిపింది. పూర్తిగా విధ్వంసమైన గాజా పరిస్థితి ఏమీ బాగోలేదని, ప్రజలు ఆకలితో అలమటిస్తున్నారని, వారిని ఖాళీ చేయించి.. దానిని స్వేచ్ఛా ప్రాంతం(ఫ్రీడమ్ జోన్)గా అభివృద్ధి చేస్తానని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ గతంలోనే ప్రకటించడం గమనార్హం. మరోవైపు పాలస్తీనా తమ మాతృభూమి అని, దాన్ని రక్షించుకునేందుకు ఎలాంటి త్యాగాలకైనా సిద్ధమని పాలస్తీనా హమాస్ సీనియర్ అధికారి బసెమ్ స్పష్టం చేశారు. లిబియాలో సుమారు 14 ఏళ్ల క్రితం అంతర్యుద్ధం చెలరేగింది. అప్పటి నుంచీ ఆ దేశంలో పరిస్థితి అస్తవ్యస్తంగానే ఉంది. లిబియా పశ్చిమ ప్రాంతంలో అబ్దుల్ హమీద్ నేతృత్వంలో, తూర్పు ప్రాంతంలో ఖలీఫా హఫ్తార్ నేతృత్వంలో పాలన కొనసాగుతోంది. మొత్తం దేశంపై పట్టు కోసం ఈ రెండు వర్గాల మధ్య అంతర్యుద్ధం కొనసాగుతూనే ఉంది. ఇదిలా ఉండగా, ఆపరేషన్ 'గిడియాన్స్ చారియట్స్' పేరుతో ఇజ్రాయెల్ శనివారం గాజాపై విరుచుకుపడింది. ఈ దాడుల్లో 100 మంది మరణించారు. గాజా భూభాగంలో యుద్ధాన్ని ఉధృతం చేయడంలో భాగంగా అపహరణకు గురైనవారి విడుదలతో పాటు హమాస్‌ను ఓడించడం వంటి లక్ష్యాలను సాధించడానికే ఈ ఆపరేషన్ చేపట్టినట్లు ఇజ్రాయెల్ సైన్యం 'టెలిగ్రాం'లో పోస్టు చేసింది.

ట్రంప్ నోట మళ్లీ జీరో టారిఫ్ మాట!



న్యూయార్క్, మే 17: భారత సుంకాల విషయంలో అమెరికా అధ్యక్షుడు ట్రంప్ మరోసారి అక్కసు వెళ్లగక్కారు. అమెరికా నుంచి దిగుమతి చేసుకునే వస్తువులపై 100 శాతం సుంకాలను తగ్గించుకోవడానికి భారత్ సిద్ధంగా ఉందంటూ మళ్లీ మొదటికొచ్చారు. ప్రతిపాదిత వాణిజ్య ఒప్పందం కోసం తానేమి తొందరపడటం లేదని చెప్పారు. తాజాగా ఓ న్యూస్ చానెల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో ట్రంప్ మాట్లాడుతూ.. 'ప్రపంచంలో అత్యధిక సుంకాలు విధించే దేశాల్లో భారత్ ఒకటి. వారు వ్యాపారాలు చేయడాన్ని దాదాపు అసాధ్యం చేస్తున్నారు. ప్రతీకార సుంకాల నేపథ్యంలో అమెరికాకు 100% సుంకాలు తగ్గించుకునేందు (జీరో టారిఫ్‌ల) కు సిద్ధంగా ఉన్నారు. ఆ దేశంతో త్వరలోనే వాణిజ్య ఒప్పందం అమల్లోకి రానుంది. ఈ విషయంలో నాకేం తొందరలేదు. మాతో ఒప్పందానికి చాలా దేశాలు ముందుకొస్తున్నాయి. అందరితో ఒప్పందాలంటే మా వల్ల కాదు. ప్రస్తుతం భారత్‌తో చర్చలు జరుగుతున్నాయి' అంటూ వ్యాఖ్యానించారు. ఇదివరకు ట్రంప్ ఇలాంటి వ్యాఖ్యలే చేయగా.. భారత్ తోసిపుచ్చింది.

'నీట్' ఫలితాల విడుదలపై మద్రాస్ హైకోర్టు స్టే

చెన్నై, మే 17(ఆంధ్రజ్యోతి): 'నీట్' ఫలితాల విడుదలపై మద్రాసు హైకోర్టు స్టే విధించింది. దేశవ్యాప్తంగా ఎంబీబీఎస్, బీడీఎస్ తదితర యూజీ వైద్య కోర్సులకు మే 4న నీట్‌ను నిర్వహించారు. పరీక్ష జరుగుతున్న సమయంలో విద్యుత్ సరఫరా నిలిచిపోవడంతో ఇబ్బందిపడిన తమకు మళ్లీ పరీక్ష నిర్వహించేలా ఉత్తర్వులు జారీ చేయాలంటూ తిరువళ్లూర్, రాణిపేట జిల్లాలకు చెందిన 13మంది విద్యార్థులు హైకోర్టులో పిటిషన్లు దాఖలు చేశారు. ఈ వ్యాజ్యాలను విచారించిన మద్రాసు హైకోర్టు... ఫలితాల విడుదలపై స్టే విధించింది.

మా ఎయిర్‌బేస్‌లను భారత్ దెబ్బతీసింది

నూర్‌ఖాన్ వైమానిక స్థావరంపై దాడి చేసింది

- తొలిసారి అంగీకరించిన దాయాది దేశం
- దాడుల విషయం ఆర్మీచీఫ్ అర్ధరాత్రి తెలిపారు
- ధ్రువీకరించిన ప్రధాని షెహబాజ్ షరీఫ్



న్యూఢిల్లీ, మే 17 : ఆపరేషన్ సిందూర్ దెబ్బ బలంగా తగిలిన విషయం ఎట్టకేలకు దాయాది దేశం అంగీకరించింది. తమ వైమానిక స్థావరాలపై భారత్ దాడులు జరిపిందని పాకిస్థాన్ తొలిసారి ఒప్పుకొంది. రావల్పిండిలోని నూర్‌ఖాన్ సహా పలు ప్రాంతాల్లోని ఎయిర్‌బేస్‌లపై ఈ దాడులు జరిగాయని పాకిస్థాన్ ప్రధానమంత్రి షెహబాజ్ షరీఫ్ స్వయంగా ధ్రువీకరించారు. పహల్గామ్ ఉగ్రదాడికి ప్రతీకారంగా భారత్ ఆపరేషన్ సిందూర్ పేరిట పాకిస్థాన్‌లోని ఉగ్రవాద స్థావరాలు, ఎయిర్‌బేస్‌లపై విరుచుకుపడిన విషయం తెలిసిందే. తమ ఎయిర్‌బేస్‌లు లక్ష్యంగా దాడులు జరిగినట్టు ఈ నెల 10వ తేదీ తెల్లవారుజామున, 2.30 గంటలకు, ఆర్మీ చీఫ్ మునీర్ ఫోన్‌చేసి తనకు తెలిపారని షెహబాజ్ వివరించారు. ఆయన ప్రకటనకు సంబంధించిన వీడియో వైరల్ అవుతోంది. ఆ వీడియోను అనుసరించి.. ప్రధాని షరీఫ్ శుక్రవారం రాత్రి ఓ కార్యక్రమంలో మాట్లాడారు. భారత క్షిపణులు తమ లక్ష్యాన్ని చేరుకున్నాయని ఆయన అంగీకరించారని పాకిస్థాన్‌కు చెందిన జియో న్యూస్‌ను ఉటంకిస్తూ ఏఎన్ఐ వార్తాసంస్థ తెలిపింది. భారత్ దాడులను ఎదుర్కొనేందుకు స్వదేశీ సాంకేతికతతోపాటు చైనా తయారీ జెట్లను వైమానిక దళం ఉపయోగించిందని తెలిపారు. కాగా, పాక్ ప్రధాని వ్యాఖ్యల వీడియోను బీజేపీ నేత అమిత్ మాలవీయా 'ఎక్స్'లో పంచుకున్నారు. "నూర్‌ఖాన్ ఎయిర్‌బేస్ సహా ఇతర స్థావరాలను భారత్ పేల్చివేసిందని స్వయంగా పాకిస్థాన్ అంగీకరించింది. పాక్‌లో బాగా లోపలకు చొచ్చుకెళ్లి మనం జరిపిన క్షిపణి దాడుల వార్తలతో అర్ధరాత్రి ప్రధాని షెహబాజ్ షరీఫ్ నిద్రలేశారు. ఆపరేషన్ సిందూర్ విధ్వంస విస్తృతి ఏ స్థాయిలో ఉన్నదనేది ఇది తెలియజేస్తోంది" అని ఆయన తెలిపారు.

లోకం తీరు



కాంగ్రెస్‌ను కాదని థరూర్‌కు పట్టం

(మొదటి పేజీ తరువాయి)

మా పార్టీ అధ్యక్షుడు ఖర్గే, లోక్‌సభలో విపక్ష నేత రాహుల్ గాంధీని.. అఖిలపక్షం బృందాలకు పేర్లను పంపాలని కోరారు. కేంద్ర మాజీ మంత్రి ఆనంద్ శర్మ, లోక్‌సభలో కాంగ్రెస్ పక్ష ఉపనేత గౌరవ్ గొగోయ్, రాజ్యసభ ఎంపీ సయ్యద్ నాసిర్ హుస్సేన్, లోక్‌సభ ఎంపీ రాజా బ్రార్ పేర్లను రాహుల్‌గాంధీ ప్రతిపాదించారు. కేంద్రం మాత్రం ఏకపక్షంగా శశిథరూర్ పేరును ప్రకటించింది. దీన్ని బట్టి, ముందుగానే పేర్లను నిర్ణయించుకుని, నామమాత్రంగా ఖర్గే, రాహుల్‌ను పేర్లివ్వాలని అడిగారని స్పష్టమవుతోంది" అని వ్యాఖ్యానించారు. ట్రంప్ మధ్యవర్తిత్వ ప్రకటనపై మోదీ మౌనం వీడడం లేదని ఎద్దేవా చేశారు.



థరూర్, రవిశంకర్, బైజయంత్, సంజయ్‌కుమార్ ఝా, కనిమొళి, సుప్రియా సూలే, శ్రీకాంత్ శిందే

ఆ ఏడుగురు ఎంపీలు వీరే..

ఉగ్రవాదాన్ని ఏమాత్రం సహించబోమనే సందేశాన్ని ఐక్య రాజ్య సమితి(ఐరాస) భద్రతామండలిలోని సభ్య దేశాలతోపాటు.. ఇతర ప్రధాన భాగస్వామ్య దేశాలకు వివరించేందుకు కేంద్ర ప్రభుత్వం శనివారం ఏడు అఖిలపక్ష బృందాలను ఏర్పాటు చేసింది. ఒక్కో బృందంలో ఆరేడుగురు ఎంపీలతో పాటు.. సీనియర్ దౌత్యవేత్తలు, మాజీ రాయబారులుంటారు. ఈ బృందాలకు.. ఏడుగురు ఎంపీలు నేతృత్వం వహిస్తారు. వీరిలో నలుగురు అధికార ఎన్డీయే కూటమి, మరో ముగ్గురు విపక్ష ఇండియా కూటమి పార్టీల పార్లమెంట్ సభ్యులు. ఈ జాబితాలో శశిథరూర్(కాంగ్రెస్), రవిశంకర్‌ప్రసాద్(బీజేపీ), బైజయంత్ పాండా(బీజేపీ), సంజయ్‌కుమార్ ఝా(జేడీయూ), కనిమొళి(డీఎంకే), సుప్రియా సూలే(ఎన్సీపీ-శరద్‌పవార్), శ్రీకాంత్ శిందే(శివసేన) ఉన్నారు. ఈ నెల 22 తర్వాత ఈ బృందాలు విదేశాలలో పర్యటించే అవకాశాలున్నాయి. పహల్గాం ఉగ్రదాడిలో 26 మంది చనిపోవడం, పాక్‌పై భారత్ చేపట్టిన 'ఆపరేషన్ సిందూర్, పాక్ ఆక్రమిత కశ్మీర్‌లో ఉగ్రవాదంపై ఈ బృందాలు విదేశాలలో ప్రచారం చేస్తాయి.

పీవీ బాటలో మోదీ!

దౌత్య యుద్ధంపై మాజీ ప్రధాని పీవీ బాటనే ఇప్పుడు మోదీ ఎంచుకున్నట్లు తెలుస్తోంది. 1994లో కశ్మీర్‌లో మానవ హక్కుల ఉల్లంఘన జరుగుతోందంటూ పాకిస్థాన్ దుష్ప్రచారం చేసింది. జెనీవాలోని ఐక్య రాజ్య సమితి మానవ హక్కుల కమిషన్‌లో తీర్మానాన్ని ప్రవేశపెట్టింది. దాంతో పీవీ అప్పటి విపక్ష నేత వాజ్‌పేయి నేతృత్వంలో ఓ ప్రతినిధి బృందాన్ని జెనీవాకు పంపించారు. ఆ బృందంలో అప్పటి జమ్మూకశ్మీర్ సీఎం ఫరూక్ అబ్దుల్లా, సల్మాన్ ఖుర్షీద్, హమీద్ అన్సారీ ఉన్నారు. వీరి దౌత్య నీతితో పాక్ ప్రవేశపెట్టిన తీర్మానం వీగిపోయింది. 2008లో కూడా ముంబై ఉగ్రదాడుల్లో పాక్ ప్రమేయముందనే సందేశాన్ని ప్రపంచదేశాలకు అందించేందుకు అప్పటి ప్రధాని మన్మోహన్ సింగ్ బృందాలను పంపారు. ఇప్పుడు మోదీ కూడా.. పాక్ కుతంత్రాలపై ప్రపంచానికి వివరించే ప్రయత్నం చేస్తున్నారు.

డీ4 వ్యవస్థ కోసం బీఈఎల్, ఆర్మీ మధ్య ఒప్పందం

డ్రోన్ దాడులను సమర్థవంతంగా అడ్డుకునేందుకు దోహదపడే ఇంటిగ్రేటెడ్ డ్రోన్ డిటెక్షన్ అండ్ ఇంటర్‌డిక్షన్ సిస్టమ్ (ఐడీడీఐఎస్ లేదా డీ4)కు సంబంధించి భారత్ ఎలక్ట్రానిక్స్ లిమిటెడ్ (బీఈఎల్), భారత ఆర్మీ ఎయిర్ డిఫెన్స్ శుక్రవారం ఒప్పందంపై సంతకాలు చేశాయి. ఈ వ్యవస్థను మేక్ ఇన్ ఇండియాలో భాగంగా డీఆర్‌డీవో, బీఈఎల్‌లు సంయుక్తంగా అభివృద్ధి చేశాయి. శత్రు డ్రోన్లను గుర్తించడంతోపాటు ట్రాక్ చేయడం, ధ్వంసం చేయడానికి ఐడీడీఐఎస్‌ను అభివృద్ధి చేశారు. ఇది గగనతల ముప్పుల నుంచి రక్షణ కల్పించడంలో కీలకంగా మారుతోంది. గత ఏప్రిల్ 7 తర్వాతి నుంచి అదనంగా రూ.572 కోట్ల విలువైన ఆర్డర్లను పొందినట్టు బీఈఎల్ వెల్లడించింది. సంస్థ పొందిన ప్రధాన ఆర్డర్లలో ఐడీడీఐఎస్‌తో పాటు సాఫ్ట్‌వేర్ డిఫైన్డ్ రేడియో(ఎస్‌డీఆర్), జామర్లు, విడిభాగాలు వంటివి ఉన్నాయి.

తుర్కియేకు అమెరికా 'సైడ్ విండర్' క్షిపణులు

న్యూఢిల్లీ, మే 17 : తుర్కియేకు 304 మిలియన్ డాలర్ల విలువైన క్షిపణులను విక్రయించే ఒప్పందానికి ఇటీవల ఆమోదం తెలిపిన అమెరికా.. ఆ ఒప్పందంలో భాగంగా 60 ఏఐఎం-9ఎక్స్ సైడ్ విండర్ క్షిపణులను సరఫరా చేయనుంది. స్వల్ప శ్రేణి ఎయిర్ టు ఎయిర్ క్షిపణి అయిన సైడ్ విండర్‌ను ఎఫ్-16వీ యుద్ధ విమానాల్లో వినియోగించవచ్చు. గగనతలంలో యుద్ధ విమానాల మధ్య జరిగే పోరులో ఈ సైడ్ విండర్ క్షిపణులు అత్యంత ప్రభావం చూపుతాయి. తుర్కియే ఇటీవల 40 ఎఫ్-16వీ విమానాలను సమకూర్చుకోగా.. ఈ సైడ్ విండర్‌లతో ఆ దేశ వాయుసేన మరింత బలోపేతం కానుంది. అయితే, భారత్‌కు వ్యతిరేకంగా ఇటీవల పాకిస్థాన్‌కు డ్రోన్లు, క్షిపణులు అందజేసిన తుర్కియే.. ఈ సైడ్‌విండర్‌లను కూడా పాక్‌కు ఇచ్చే ప్రమాదం ఉంది.

బ్రహ్మోస్ క్షిపణుల కోసం మరో 20 సుఖోయ్ విమానాల అప్‌గ్రేడ్

న్యూఢిల్లీ, మే 17: పాకిస్థాన్, చైనాలకు కంటి మీద నిద్ర లేకుండా చేసేందుకు మోదీ సర్కారు కీలక నిర్ణయం తీసుకున్నది. ఆపరేషన్ సిందూర్‌లో పాక్ వెన్ను విరవడంలో బ్రహ్మోస్ క్షిపణులు కీలక పాత్ర పోషించిన నేపథ్యంలో బ్రహ్మోస్-ఏ క్షిపణులను మోసుకెళ్లేందుకు వీలుగా మరో 20 సుఖోయ్ యుద్ధ విమానాలను అప్‌గ్రేడ్ చేయాలని కేంద్రం నిర్ణయించింది. దీంతో బ్రహ్మోస్-ఏ క్షిపణులను మోసుకెళ్లే సామర్థ్యం గల సుఖోయ్ యుద్ధ విమానాల సంఖ్య 60కి చేరుకుంది. ఈ బాధ్యతను హెచ్ఏఎల్‌కి అప్పగించారు. ప్రస్తుతం 2.5-టన్నుల బ్రహ్మోస్-ఎ క్షిపణిని సుఖోయ్ విమానం మోసుకెళ్లగలుగుతుంది. ఇక నుంచి 2.8 టన్నుల బ్రహ్మోస్-ఎ క్షిపణిని 400 కి.మీలకు పైగా దూరంలోని లక్ష్యాన్ని ఢీకొట్టేలా సుఖోయ్ విమానాలను అభివృద్ధి చేస్తారు.

రాష్ట్రపతికి గడువు.. కేంద్రమే పెట్టింది!



2016లో రెండు మెమోలు జారీ చేసిన కేంద్ర హోంశాఖ

- రాష్ట్రాల బిల్లుల మీద 3 నెలల్లోపు ఆమోదం తెలుపాలని రాష్ట్రపతికి సూచన
- ఆ మెమోలనే ప్రస్తావించిన సుప్రీంకోర్టు

న్యూఢిల్లీ, మే 17: రాష్ట్ర అసెంబ్లీలు ఆమోదించి పంపిన బిల్లుల మీద గవర్నర్లు, రాష్ట్రపతి నిర్ణీత గడువులోపు ఆమోదముద్ర వేయాలని పేర్కొంటూ సుప్రీంకోర్టు తీర్పునివ్వటం మీద రాష్ట్రపతి తాజాగా ఆక్షేపణ తెలిపిన విషయం తెలిసిందే. అయితే, బిల్లుల ఆమోదం గడువు విషయంలో సుప్రీంకోర్టు కొత్తగా ఏమీ చెప్పలేదని, కేంద్రప్రభుత్వం గతంలో స్వయంగా విడుదల చేసిన కొన్ని అధికారిక ఉత్తర్వులనే ప్రస్తావించి, వాటిని అమలు చేయాలని నిర్దేశించిందని తాజాగా వెల్లడైంది. ప్రభుత్వ నిర్ణయాల్లో జాప్యాన్ని నివారించటం కోసం.. బిల్లులను రాష్ట్రపతి మూడు నెలల్లోపు ఆమోదించాలని సూచిస్తూ కేంద్ర హోంశాఖ 2016లో రెండు మెమోలు జారీ చేసింది. తీర్పును వెలువరించిన సందర్భంగా జస్టిస్ జేబీ పార్థివాలా వీటి గురించి ప్రస్తావిస్తూ.. 'గవర్నర్ సిఫార్సు మేరకు అందిన బిల్లుల మీద మూడు నెలల్లోపు రాష్ట్రపతి నిర్ణయం తీసుకోవాల్సిన అవసరం ఉందని కేంద్ర హోంశాఖ పేర్కొన్న గడువు సముచితమైనదేనని భావిస్తున్నాం' అని స్పష్టం చేశారు. ఈ మేరకు 2016 ఫిబ్రవరి 4వ తేదీన కేంద్ర హోంశాఖ జారీ చేసిన తొలి మెమోను సుప్రీంకోర్టు తన తీర్పులో ఉదహరించింది. 'స్పష్టమైన నిబంధనలున్నప్పటికీ, రాష్ట్రాల బిల్లులకు సంబంధించి అనవసర జాప్యం జరుగుతోంది. దీనిని నివారించటానికి, రాష్ట్రాల నుంచి బిల్లు అందిన మూడు నెలల్లోపు తుది నిర్ణయం తీసుకోవాలి. దీనిని కచ్చితంగా పాటించాలి' అని ఈ మెమో స్పష్టంగా పేర్కొనటం గమనార్హం. అంతేకాదు, రాష్ట్రాల నుంచి వచ్చిన బిల్లులలోని అంశాల ఆధారంగా సదరు బిల్లులను సంబంధిత కేంద్ర మంత్రిత్వ శాఖలకు పంపటంలో కేంద్రహోంశాఖ మధ్యవర్తిగా వ్యవహరిస్తుందని, బిల్లులోని భాష, పదాల కూర్పు, రాజ్యాంగపరమైన ఆమోదాన్ని కలిగి ఉందా? అన్నవాటిని పరిశీలించటానికి కేంద్ర న్యాయ శాఖకు పంపాలని ఆ మెమో పేర్కొంది. బిల్లును అందుకున్న మంత్రిత్వశాఖ 15 రోజుల్లోపు తన స్పందన హోంశాఖకు తెలియజేయాలని, జాప్యం జరిగితే అందుకు కారణాలు తెలపాలని స్పష్టం చేసింది. నెలలోపు ఎటువంటి స్పందన లేకపోతే, సదరు శాఖకు ఆ బిల్లు మీద అభ్యంతరాలు లేవని భావించాలని తెలిపింది.

నెలలోపు రాష్ట్రాలు వివరణ ఇవ్వాలి

2016 ఫిబ్రవరి 4వ తేదీనే కేంద్రహోంశాఖ జారీ చేసిన రెండో మెమోను కూడా సుప్రీంకోర్టు తన తీర్పులో ఉదహరించింది. బిల్లు మీద సంబంధిత కేంద్ర మంత్రిత్వశాఖకు ఏమైనా అభ్యంతరాలున్నా, మరిన్ని వివరాలు కావాలని భావించినా ఆయా రాష్ట్ర ప్రభుత్వాలకు కచ్చితంగా తెలియజేయాలని, రాష్ట్ర ప్రభుత్వాలు నెలలోపు వివరణ ఇవ్వాలని ఈ మెమో పేర్కొంది. నిర్ణయాత్మక ప్రక్రియలో ఉన్న వివిధ భాగస్వాములకు గడువు విధించటం అనేది.. రాజ్యాంగ విధులను నిర్దేశించే ఆర్టికల్ 201కు ఏ రకంగానూ విరుద్ధం కాదని జస్టిస్ పార్థివాలా స్పష్టం చేశారు. ఆర్టికల్ 201 ప్రకారం రాష్ట్రపతి పరిశీలనకు గవర్నర్ పంపిన బిల్లులను వీలైనంత త్వరగా పరిష్కరించాలని గతంలో వచ్చిన సర్కారియా, పూంఛీ కమిషన్లు చేసిన సిఫార్సులకు తగినట్లుగానే 2016లో కేంద్రం జారీ చేసిన మెమోలు ఉన్నాయని నిపుణులు గుర్తు చేస్తున్నారు.

నేడు నింగిలోకి నిఘా నేత్రం

- పీఎస్ఎల్వీ-సీ61 రాకెట్ ద్వారా ఈవోఎస్-09 ఉపగ్రహ ప్రయోగం



సూళ్లూరుపేట, మే 17(ఆంధ్రజ్యోతి): సరిహద్దుల్లో నిరంతర నిఘా కోసం ఉద్దేశించిన ఈవోఎస్-09 (రీశాట్-1బీ) ఉపగ్రహాన్ని పీఎస్ఎల్వీ-సీ 61 రాకెట్ నేడు నింగిలోకి మోసుకెళ్లనుంది. తిరుపతి జిల్లాలోని శ్రీహరికోట షార్ అంతరిక్ష కేంద్రం నుంచి ఆదివారం ఉదయం 5.59 గంటలకు ఈ ప్రయోగం జరగనుంది. శనివారం ఉదయం 7.59 గంటలకు కౌంట్‌డౌన్ ప్రారంభించారు. 22 గంటల పాటు ఈ కౌంట్‌డౌన్ కొనసాగుతుంది. ఒకటో ప్రయోగ వేదిక నుంచి పీఎస్ఎల్వీ-సీ 61 రాకెట్ అంతరిక్షంలోకి దూసుకెళ్లనుంది. కాగా, రాకెట్‌లో ద్రవ ఇంధనం, హీలియం, నైట్రోజన్ గ్యాస్‌ను నింపే కార్యక్రమాన్ని శాస్త్రవేత్తలు పూర్తిచేశారు. ఇస్రో ఛైర్మన్ డాక్టర్ వి.నారాయణన్ శుక్రవారం రాత్రి షార్‌కు చేరుకొని ప్రయోగ వేదిక పైనున్న పీఎస్ఎల్వీ-సీ 61 రాకెట్‌ను పరిశీలించారు. రీశాట్-1బీ ఉపగ్రహం బరువు 1,696.24 కిలోలు. దేశ భద్రత, సైనిక అవసరాల కోసం దీన్ని ప్రయోగిస్తున్నారు. భారత్‌కు ఇప్పటికే అంతరిక్షంలో 50కి పైగా ఉపగ్రహాలు ఉన్నాయి. ఈ రాడార్ ఇమేజింగ్ శాటిలైట్ వాటితో జత కలవనుంది. ఇప్పటికే కార్టోశాట్-1 ఉపగ్రహం లోయర్ ఎర్త్ ఆర్బిట్‌లో తిరుగుతూ చిత్రాలు అందిస్తోంది. అయితే అది రాత్రివేళల్లో ప్రతికూల వాతావరణంలో ఉపయోగపడటం లేదు. తాజాగా పీఎస్ఎల్వీ-సీ 61 రాకెట్ ద్వారా ప్రయోగించే ఈవోఎస్-09 ఉపగ్రహంలో అమర్చిన సీ-బ్యాండ్ సింథటిక్ ఎపర్చర్ రాడార్ ద్వారా ఎలాంటి వాతావరణ పరిస్థితుల్లోనైనా అధిక రెజల్యూషన్‌తో కూడిన భూ ఉపరితల చిత్రాలు లభిస్తాయి.

ఐదేళ్ల దాకా సేవలు

ఈ ఉపగ్రహం ఐదేళ్లు సేవలందించనుంది. పాకిస్థాన్‌తో పాటు చైనా సరిహద్దుల్లోని సున్నిత ప్రదేశాలపై ఈ ఉపగ్రహం కన్ను ఉంటుంది. దేశ సరిహద్దు రక్షణే కాకుండా వ్యవసాయం, అటవీ, భూగర్భం, ప్రకృతి వైపరీత్యాలపై ఎప్పటికప్పుడు సమాచారం చేరవేస్తుంది. రీశాట్-1బీ ఉపగ్రహం కక్ష్యలోకి చేరిన 101 నిమిషాల తరువాత తన పని ప్రారంభిస్తుంది.

ముంబైలో ఇద్దరు ఐఎస్ సభ్యుల అరెస్ట్

న్యూఢిల్లీ, మే 17: ఇస్లామిక్ స్టేట్(ఐఎస్) ఉగ్ర సంస్థకు చెందిన నిద్రాణ దళాల(స్లీపర్ మాడ్యుల్)తో సంబంధం ఉన్న ఇద్దరు వ్యక్తులను జాతీయ దర్యాప్తు సంస్థ(ఎన్ఐఏ) అరెస్ట్ చేసింది. అబ్దుల్లా ఫయాజ్ షేక్ అలియాస్ డైపర్‌వాలా, తల్హా ఖాన్ 2023లో మహారాష్ట్రలోని పుణెలో ఐఈడీ తయారీ, పరీక్షలకు సంబంధించిన కేసులో నిందితులు. రెండేళ్లుగా తప్పించుకు తిరుగుతున్నారు. వీరిపై నాన్-బెయిలబుల్ వారెంట్ జారీ అయ్యింది. వీరి సమాచారం ఇచ్చిన వారికి ఎన్ఐఏ రూ.3 లక్షల చొప్పున నగదు బహుమతిని ప్రకటించింది. తాజాగా వీరిద్దరూ ఇండోనేషియా రాజధాని జకర్తాలో తలదాచుకుంటున్నట్లు సమాచారం అందుకున్న ఎన్ఐఏ.. బ్యూరో ఆఫ్ ఇమిగ్రేషన్ సాయంతో అరెస్టు చేసింది. ముంబై అంతర్జాతీయ విమానాశ్రయంలో ఎన్ఐఏ వీరిని అదుపులోకి తీసుకుంది.

జన్యువును మార్చి.. మృత్యువును ఏమార్చి!

- అమెరికాలో 7 నెలల చిన్నారికి అరుదైన 'జన్యు సవరణ' చికిత్స
- భారత సంతతి వైద్యుడు కిరణ్ ముసునూరు కీలకపాత్ర



కిరణ్ అండ్ రెబెక్కా

వాషింగ్టన్, మే 17: అమెరికాలోని పెన్సిల్వేనియాకు చెందిన చిన్నారి కేజే మల్డూన్. పుట్టుకతోనే ఏదో అనారోగ్యం. పరీక్షలు చేసిన వైద్యులు 'సీపీఎస్ 1'గా పిలిచే అరుదైన జన్యులోపంగా గుర్తించారు. సగటున ప్రతి 13 లక్షల మందిలో ఒకరికి మాత్రమే వచ్చే సమస్య. ఇలా పుట్టిన చిన్నారుల్లో చాలా మంది కొన్ని నెలల్లోనే చనిపోతారు. ఒకవేళ బతికినా మానసిక, శారీరక ఎదుగుదల సరిగా ఉండక.. జీవచ్ఛవంలా బతకాల్సిందే. లక్షల మందిలో ఒకరికి వచ్చే సమస్య కాబట్టి.. దీనిపై పెద్ద స్థాయిలో పరిశోధనలు, ఔషధాల తయారీ వంటివేవీ లేవు. కానీ.. అమెరికా వైద్య నిపుణులు అత్యంత అరుదైన జన్యు సమస్యకు.. అంతే వినూత్నమైన 'జన్యు సవరణ (జీన్ ఎడిటింగ్)' చికిత్స చేసి కేజే ప్రాణాలు నిలబెట్టారు. జన్యుమార్పిడి చికిత్సల్లో ఉపయోగించే క్రిస్పర్ విధానం సాయంతో.. ఆ చిన్నారిలోని జన్యువులోని రసాయనాల అమరికలో ఉన్న లోపాన్ని సవరించారు. ఇలా 'ఓ వ్యక్తిలోని జన్యులోపాన్ని వారికే ప్రత్యేకించిన (పర్సనలైజ్డ్/ కస్టమైజ్డ్ జీన్ ఎడిటింగ్ థెరపీ) చికిత్స'తో నయం చేయడం ప్రపంచంలో ఇదే మొదటిసారి.

సరికొత్త విధానంలో రూపొందించి..

కేజే పుట్టిన రెండు వారాలకే అతడి కాలేయ కణాల్లోని ఓ జన్యువులో లోపాన్ని వైద్యులు గుర్తించారు. జీవక్రియల్లో భాగంగా మన శరీరంలో ఉత్పత్తయ్యే అమ్మోనియా, ఇతర విష పదార్థాలను నిర్వీర్యం చేసే ఎంజైమ్‌ను కాలేయం ఉత్పత్తి చేయడానికి ఆ జన్యువే కీలకం. దానిలో లోపం వల్ల ఆ ఎంజైమ్ సరిగా ఉత్పత్తిగాక.. శరీరంలో విష పదార్థాలు పేరుకుపోయి.. మెదడు దెబ్బతింటుంది. కోమాలోకి వెళ్లిపోయి, చనిపోయే ప్రమాదం ఉంటుంది. దీనిపై ఫిలడెల్ఫియా పిల్లల ఆస్పత్రి నిపుణురాలు రెబెక్కా ఆర్లెన్స్ నిక్లాస్, పెన్సిల్వేనియా యూనివర్సిటీ వైద్య నిపుణుడు, భారత సంతతికి చెందిన కిరణ్ ముసునూరు బృందం ఫోకస్ చేసింది. వినూత్నమైన ప్రయోగాత్మక చికిత్స చేసేందుకు కేజే తల్లిదండ్రులు నికోల్, కైల్‌లను ఒప్పించింది. కణాల్లోని జన్యువులను కత్తిరించి.. ఏదైనా భాగాన్ని తొలగించడానికి, అవసరమైతే అతికించడానికి వీలయ్యే 'క్రిస్పర్ కాస్9' విధానాన్ని వినియోగించింది. కేజే కాలేయ కణాలను సేకరించి పరిశోధన చేసింది. అతడి కాలేయ కణాల్లోకి చొచ్చుకెళ్లి.. లోపం ఉన్న జన్యుభాగాన్ని మార్చేలా ఆదేశాలు ఇచ్చే పదార్థాన్ని రూపొందించింది. ఇందుకోసం సుమారు ఆరు నెలల సమయం పట్టింది. ఈ ఏడాది ఫిబ్రవరిలో కేజే (అప్పటికి ఏడు నెలల వయసు)కు దానితో చికిత్స చేసింది. రెండు నెలల పాటు పూర్తిగా పర్యవేక్షణ చేసి, చికిత్స విజయవంతమైందని తేల్చింది. ఇప్పుడు కేజే పూర్తి ఆరోగ్యంగా ఉన్నట్టు ప్రకటించింది. జన్యుపరమైన సమస్యలతో బాధపడుతున్నవారికి ప్రత్యేకించిన చికిత్సలు చేసేందుకు ఈ ప్రయోగం మార్గం సుగమం చేసిందని శాస్త్రవేత్తలు చెబుతున్నారు.

తీగలు తగిలి ఐదు పాడి గేదెలు మృతి

కృష్ణకాలనీ, మే 17 (ఆంధ్రజ్యోతి): తెగిపోయిన 11కేవీ విద్యుత్ తీగలు తాకి ఐదు పాడి గేదెలు మృతి చెందాయి. ఈ ఘటన శనివారం భూపాలపల్లి మునిసిపాలిటీ పరిధిలోని భాస్కర్‌గడ్డ సమీపంలోని పంట పోలాల్లో చోటు చేసుకుంది. ఇదే గ్రామానికి ఎందిన కడారి ఓదేలు, బోయిని రమేష్‌లకు చెందిన ఐదు పాడి గెదేలు రోజువారి మాదిరిగా మేతకు వెళ్లాయి. ఈ క్రమంలో శుక్రవారం రాత్రి కురిసిన భారీ వర్షం కారణంగా 11కేవీ విద్యుత్ వైర్లు తెగిపోయి ఉండగా అట్టి తీగలకు తాకి ఐదు గేదేలు అక్కడికక్కడే మృత్యువాత పడ్డాయి. గేదెలే జీవనాధారంగా తాము జీవనాన్ని సాగిస్తున్నామని, తమకు న్యాయం చేయాలంటూ బాధితులు వేడుకుంటున్నారు.

నరేంద్రమోదీ తన వైఖరి మార్చుకోవాలి

దిష్టిబొమ్మ దహనం చేసిన కాంగ్రెస్ నాయకులు

ములుగు, మే 17(ఆంధ్రజ్యోతి): కాంగ్రెస్ పార్టీ జాతీయ నాయకుడు రాహుల్ గాంధీని అక్రమంగా అరెస్ట్ చేయడాన్ని నిరసిస్తూ యూత్ కాంగ్రెస్ ఆద్వర్యంలో ప్రధాని దిష్టిబొమ్మను దహనం చేశారు. శనివారం జిల్లా కేంద్రంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు ఇస్సార్ పాల్గొని మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం కార్మిక, కర్షక వ్యతిరేక విధానాలను అవలంబిస్తుందన్నారు. ప్రధాని నరేంద్రమోదీ తన పంతాను మార్చుకోవాలని కోరారు. న్యాయం కోసం సత్యాగ్రహ ప్రచారానికి వచ్చిన రాహుల్ గాంధీని అక్రమంగా అరెస్ట్ చేశారని, బీజేపీ నియంత పాలనను ప్రజలు గమనిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు రవిచందర్, రాజేందర్‌గౌడ్, రవి యాదవ్, సుమన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



ప్రధాని మోదీ దిష్టిబొమ్మను దహనం చేస్తున్న యూత్ కాంగ్రెస్ నాయకులు

● ఏటూరునాగారం : బీహార్‌లో రాహుల్ గాంధీని అక్రమంగా అరెస్టు చేయడం అప్రజాస్వామికమని కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు చిటమట రఘు మండిపడ్డారు. మండల కేంద్రంలోని కాంగ్రెస్ మండల పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సమావేశంలో రాష్ట్ర రోడ్డు రవాణా డైరెక్టర్ వసంత శ్రీనివాస్ యాదవ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఇర్సవడ్ల వెంకన్న, జిల్లా ఉపాధ్యక్షుడు ఎమ్డీ. ఖలీల్ ఖాన్, జిల్లా కార్యదర్శి గుడ్ల దేవేందర్, జిల్లా అధికార ప్రతినిధి ముక్కెర లాలయ్య, పీఏసీఎస్ వైస్ చైర్మన్ చెన్నూరి బాలరాజు, మాజీ జడ్పీటీసీ గాంధీ, బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి వావిలాల నర్సింగరావు, మండల ప్రధాన కార్యదర్శి వావిలాల చిన్నఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

ఆస్పత్రి భోజనంలో నాణ్యత పాటించాలి

ములుగు, మే 17(ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ ఆస్పత్రిలో రోగులకు పెడుతున్న భోజనంలో నాణ్యత పాటించాలని జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ బానోతు రవిచందర్‌నాయక్ అన్నారు. శనివారం ములుగు ఏరియా అస్పత్రిని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆస్పత్రి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలన్నారు. వైద్యులు సమయ పాలన పాటించాలని కోరారు. డాక్టర్లు ఆస్పత్రిలో అందుబాటులో సూచించారు. ఆస్పత్రి సిబ్బంది, వైద్యులు పొరపాట్లు చేసి ప్రభుత్వానికి, మంత్రి సీతక్కకు చెడ్డపేరు తీసుకురావొద్దన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు భరత్‌కుమార్, రేవంత్ యాదవ్, రాములు, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

విద్యుదాఘాతంతో వ్యక్తి మృతి

వెంకటాపురం, మే 17 (ఆంధ్రజ్యోతి): విద్యుదాఘాతంతో వ్యక్తి మృతిచెందిన సంఘటన శనివారం రాత్రి మండలకేంద్రంలో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే.. మండలకేంద్రంలోని బీసీమర్రిగూడెం గ్రామానికి చెందిన బొల్లె ప్రశాంత్(30) స్థానికంగా ట్రాక్టర్ డ్రైవర్‌గా పనిచేస్తునాడు. శనివారం రాత్రి ఆరుబయట నిద్రించేందుకు టేబుల్ ఫ్యాన్ ఏర్పాటుచేసే క్రమంలో విద్యుత్‌షాక్‌కు గురయాడు. టేబుల్ ఫ్యాన్‌కు ప్లగ్ లేకపోవడంతో దాని వైర్లను స్విచ్‌బోర్డు బాక్స్‌లో పెడుతుండగా ఒక్కసారిగా విద్యుత్‌షాక్‌కు గురై కుప్పకూలి అపస్మారకస్థితిలోకి వెళ్లాడు ఈవిషయాన్ని గమనించిన కుటుంబసభ్యులు హుటాహుటిన ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. పరీక్షించిన వైద్యులు ప్రశాంత్ అప్పటికే మృతిచెందినట్లు తెలిపారు. చిన్నవయసులోనే ప్రశాంత్ మృతిచెందడంతో గ్రామంలో విషాధఛాయలు అలుముకున్నాయి. కాగా, మృతుడికి భార్య స్వరూప, ఐదేళ్ల కుమారుడు ఉన్నారు. కుటుంబసభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్సై తిరుపతిరావు తెలిపారు.

అదనపు వసూళ్ళు చేస్తే కఠిన చర్యలు

ఏటూరునాగారం, మే 17 (ఆంధ్రజ్యోతి): మీసేవ కేంద్రాలలో ప్రజల నుంచి అదనంగా అదనపు వసూళ్ళు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ములుగు జిల్లా ఈ-డిస్ట్రిక్ట్ మేనేజర్ దేవేందర్ అన్నారు. శనివారం సాయంత్రం మండల కేంద్రంలోని పలు మీసేవ కేంద్రాలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఈ-డిస్ట్రిక్ట్ మేనేజర్ దేవేందర్ మాట్లాడుతూ.. మీసేవ ఒక బలమైన బ్రాండ్‌గా ప్రజల్లో గుర్తింపు పొందిందని, దాని ప్రతిష్టను దిగజార్చేలా ఎవరూ వ్యవహరించకూడదని హెచ్చరించారు. త్వరలో ఏటూరునాగారం, రొయ్యూరులో ప్రజల సౌకర్యార్థం నూతన ఆధార్ సెంటర్‌లను ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు. ఈ తనిఖీలో టీజీటీఎస్ మేనేజర్ విజయ్, రాకేష్ పాల్గొన్నారు.

రామప్పలో విదేశీయుల సందడి

వెంకటాపూర్, మే 17, (ఆంధ్రజ్యోతి): మండలంలోని పాలంపేట గ్రామంలో గల యునెస్కో గుర్తింపు పొందిన రామప్ప దేవాలయాన్ని శనివారం స్వీడన్ దేశానికి చెందిన తాగ్వింద్ సందర్శించారు. ఈసందర్భంగా వారు రామలింగేశ్వరస్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించగా అర్చకులు తీర్థప్రసాదాలు అందజేశారు. అదేవిధంగా ఆలయానికి తూర్పు ముఖద్వా రాన ఉన్న నందీశ్వరుడిని దర్శించుకుని చుట్టూ ప్రదక్షిణలు చేశారు. అనంతరం దేవాలయ శిల్పకళా సంపదను వీక్షించి ఆలయ చరిత్ర, శిల్పకళా సౌందర్యం గురించి గైడ్‌లను అడిగి తెలుసుకుని మంత్రముగ్ధులయ్యారు.

ఐటీడీఏ ముట్టడిని జయప్రదం చేయాలి

వాజేడు, మే 17 (ఆంధ్రజ్యోతి): జీవో 3ను పునరుద్ధరించాలని డిమాండ్ చేస్తూ ఈనెల 31వతేదీన భద్రాచలం ఐటీడీఏ ఎదుట నిర్వహించే ధర్నాను విజయవంతం చేయాలని గోండ్వాన సంక్షేమ పరిషత్ ములుగు జిల్లా అధ్యక్షుడు పూనెం ప్రతాప్ శనివారం ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు. ఏజెన్సీ ప్రాంతంలోని ఆదివాసీలు అభివృద్ధికి దూరంగా ఉన్నారని, చదువు, ఇతర మౌలిక సదుపాయాలు నేటికీ అందడంలేదని ఆవేదన వ్యక్తంచేశారు కాంగ్రెస్ ప్రభుత్వమైనా ఆదివాసీ సమాజాన్ని దృష్టిలో పెట్టుకుని వారి అభివృద్ధి కోసం తోడ్పడేవిధంగా రివ్యూ పిటిషన్ వేయాలని, లేనట్లయితే జీవో 3ను పునరుద్ధరించాలని ఆయన డిమాండ్ చేశారు. ఇందులో భాగంగానే జీవో 3ను పునరుద్ధరించాలని కోరుతూ 31న భద్రాచలం ఐటీడీఏ ముట్టడి చేపట్టనున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి ఆదివాసీ సంఘాల నాయకులు, ఆదివాసీలు పెద్దసంఖ్యలో తరలిరావాలని ఆయన కోరారు.

వృత్తి విద్యా కోర్సు సర్టిఫికెట్ల అందజేత

కృష్ణకాలనీ, మే 17 (ఆంధ్రజ్యోతి): భూపాలపల్లి ఏరియాలోని సింగరేణి స్కిల్ డెవలప్‌మెంట్ ట్రైనింగ్ సెంటర్‌లో రెండు వారాలుగా వృత్తి నైపుణ్య శిక్షణ తీసుకొని పూర్తి చేసిన వారికి వృత్తి విద్యా సర్టిఫికేట్లను సింగరేణి ఏరియా జనరల్ మేనేజర్ ఏనుగు రాజేశ్వర్‌రెడ్డి శనివారం పంపిణీ చేశారు. సోలార్‌లో 24 మంది, డ్రోన్ శిక్షణలో 29 మంది శిక్షణ తీసుకోగా వారికి సర్టిఫికేట్లను ప్రదానం చేశారు. ఈ సందర్భంగా జీఎం మాట్లాడారు. ఎస్‌ఓటూ జీఎం కవీంద్ర, పర్సనల్ మేనేజర్ కావూరి మారుతి, పాల్గొన్నారు.

స్వల్పంగా పెరిగిన గోదావరి

కన్నాయిగూడెం , మే 17 (ఆంధ్రజ్యోతి): ములుగు జిల్లా కన్నాయిగూడెం మండలంలోని తుపాకులగూడెం వద్ద ఉన్న సమ్మక్క సాగర్ బ్యారేజీ వద్ద గోదావరిలోకి వరద నీళ్లు స్వల్పంగా పెరిగాయి. ఈ నెల పదో తేదీ వరకు ఎగువనుంచి ఇన్‌ఫ్లో పూర్తిగా తగ్గి పోయి 0 క్యూసెక్కులుగా నమోదయింది. ఎగువన కురస్తున్న వర్షాలతో ఎగువనుండి గోదావరి నదిలోకి ప్రాణహిత, ఇంద్రావతి నదుల ద్వారా స్వల్పంగా వరద వస్తుంది. దీంతో రెడుమూడు రోజులనుంచి క్రమ క్రమంగా గోదావరి నీటి మట్టం పెరుగుతూ వస్తుంది. ఎగువనుంచి 300 క్యూ సెక్కుల ఇన్ ఫ్లో వస్తుండటంతో సమ్మక్క సాగర్ బ్యారేజిలోని ఒక గేటును ఎత్తి 200 క్యూసెక్కుల నీటిని దిగువకు వదులుతున్నారు. బ్యారేజి పూర్తిస్థాయి నీటి మట్టం 6.94 టీఎమ్సీలు కాగా ప్రస్తుతం 0.804 టీఎమ్సీల నీళ్ల నిల్వ ఉన్నాయి. బ్యారేజిలో నీళ్ల లేక పోవడంతో గుట్టల గంగారం వద్ద ఉన్న జే చొక్కారావు దేవాదుల పంప్ హౌజ్ నుంచి గత కొన్ని రోజులుగా నీటి పంపింగ్‌ను నిలిపి వేశారు. సమ్మక్క సాగర్ వద్ద 72.55 మీటర్లు , దేవాదుల ఇన్‌టెక్‌వెల్ వద్ద 72.50 మీటర్ల నీటి మట్టం నమోదయింది.

ఇంటర్ సప్లిమెంటరీ పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలి

ములుగు కలెక్టరేట్, మే 17 (ఆంధ్రజ్యోతి): ఇంటర్ సప్లిమెంటరీ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని కలెక్టర్ టీఎస్.దివాకర సంబంధిత అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టరేట్‌లోని తన చాంబర్‌లో ఇంటర్మీడియట్ సప్లిమెంటరీ పరీక్షల నిర్వహణపై అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా కలెక్టర్ దివాకర మాట్లాడుతూ పరీక్ష కేంద్రాల్లో విద్యార్థులకు ఇబ్బందిలేకుండా తాగునీరు, విద్యుత్, వైద్య సదుపాయాలు ఏర్పాటు చేయాలన్నారు. సమావేశంలో అదనపు కలెక్టర్ సీహెచ్.మహేందర్‌జీ, డీఐఈవో డి.చంద్రకళ, సంబంధితశాఖల అధికారులు ఎన్.వీరేందర్, బి.శ్రీనివాస్, చంద్రశేఖర్, నాగేశ్వర్‌రావు, డి.సురేష్, దయానంద్, తదితరులు పాల్గొన్నారు.

తాళం తెరుచుకుంది!

(5వ పేజీ తరువాయి)

జరుగుతోంది. వరంగల్ సైన్స్ సెంటర్‌కు చైర్మన్‌గా ఉన్న కలెక్టర్ ఈ విషయంపై విచారణకు ఆదేశిస్తే వాస్తవాలు వెలుగులోకి వస్తాయని మాజీ ఉద్యోగులు పేర్కొంటున్నారు. ఓ సీనియర్ మంత్రి అభయ హస్తంతోనే సైన్స్ సెంటర్‌లోని ఓ అధికారి చక్రం తిప్పుతున్నారని, ఎలాంటి విచారణ జరుగకుండా సదరు మంత్రితో ఒత్తిడి తీసుకొస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. కొంతమంది అక్రమార్కుల వల్ల డీటీఎస్ ద్వారా ఎస్సీ, ఎస్టీల స్థితిగతులపై జరగాల్సిన పరిశోధనలు ముందుకు సాగకుండా అయ్యాయని విమర్శలు వినిపిస్తున్నాయి. కాగా, టీజీ కాస్ట్ నిధుల గోల్‌మాల్‌పై న్యూఢిల్లీలోని డీఎస్‌టీలో ఫిర్యాదు చేసేందుకు సైన్స్ సెంటర్‌లోని ఎస్సీ, ఎస్టీ సెంటర్‌లో పని చేసిన తాజా మాజీ ఉద్యోగులు సిద్ధమవుతున్నారు. తమకు రావాల్సిన వేతనాలతో పాటు నకిలీ ట్రావెలింగ్ బిల్లులు పెట్టి రూ.6లక్షలకు పైగా తీసుకున్న వైనంపై వారు డీటీఎస్‌కు ఫిర్యాదు చేయనున్నట్లు తెలిపారు.

అకాల వర్షం.. అంతా అస్తవ్యస్తం..!

(5వ పేజీ తరువాయి)

కురిసిన వర్షానికి పలు ప్రాంతాల్లో వరి నేలవాలింది. మండల కేంద్రంలో భారీ వర్షానికి డ్రైనేజీలు సక్రమంగా లేకపోవడం, అసంపూర్తిగా ఉన్న వాడల్లో వరదనీరు ఇళ్ల మధ్యనే భారీగా నిలిచిందని ప్రజలు గగ్గోలు పెడుతున్నారు. తడిసిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలుచేసి తమను ఆదుకోవాలని రైతులు కోరుతున్నారు.

●గణపురం : అకాల వర్షం రైతులకు శాపంగా మారింది. శనివారం తెల్లవారుజామున కురిసిన వర్షానికి కొనుగోలు కేంద్రాల్లో ఉన్న ధాన్యం తడిసింది. మండల వ్యాప్తంగా 9 పీఏసీఎస్ కేంద్రాలు, 5 ఐకేపీ కేంద్రాల్లో వరిధాన్యం కొనుగోలు కేంద్రాలు నిర్వహిస్తున్నారు. కాగా తడిసిన ధాన్యాన్ని జిల్లా పౌర సరాఫరాల అధికారి శ్రీనాథ్, డీసీవో వాల్యనాయక్‌లు బస్వరాజుపల్లి, చెల్పూరు, గణపురం, ధర్మరావుపేట కొనుగోలు కేంద్రాలను పరిశీలించారు.ఎంత వరకు కొనుగోల్లు జరిగాయని ఆరా తీశారు. రైతులకు, అధికారులకు పలు సూచనలు, సలహాలు చేశారు. పీఏసీఎస్ చైర్మన్ కుమార్ తదితరులు ఉన్నారు.

●వెంకటాపూర్ : వెంకటాపూర్ మండలంలో శనివారం తెల్లావారుజామున ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం కురిసింది. దీంతో కోనుగోలు కేంద్రాలు, కల్లాల్లో ఆరబోసిన ధాన్యం తడవగా రైతులు ఆందోళనకు గురయ్యారు. కల్లాల్లో ఆరబెట్టిన ధాన్యంపై పట్టాలు కప్పిన ఈదురుగాలులకు పట్టాలు ఎగిరిపోయి ధాన్యం నిళ్ళపాలు అయిందని రైతులు కన్నీటిపర్యంతం అయ్యారు. కాంట వేసి 10 నుంచి 15 రోజులు దాటిన మిల్లులకు తరలించకపోవడంతో ఈ పరిస్థితి ఎదురైందని రైతులు ఆరోపిస్తున్నారు.

● మల్హర్ : మండలంలోని తాడిచర్ల, మల్లారం, పెద్దతూండ్ల, కొయ్యూర్, వల్లెంకుంటతో పాటు పలు గ్రామాల్లో శుక్రవారం రాత్రి కురిసిన వర్షంతో కొనగోలు కేంద్రాల్లో పోసిన వరి ధాన్యం తడిసిపోయింది. అలాగే పెద్దతూండ్లలో ఆరబోసిన మిర్చి పంట సైతం వర్షార్పణం అయ్యింది. సుమారు రెండు గంటల పాటు కురిసిన భారీ వర్షం వల్ల కొనుగోలు కేంద్రాల్లో వరి ధాన్యం కుప్పల చుట్టూ వరద నీరు చేరింది. కొయ్యూర్‌లో పిడుగుపాటుతో విద్యుత్ తీగలు తెగిపడగా ఆర్షనపెల్లి ఆనందరావుకు చెందిన గేదె మృతి చెందింది. మృతి చెందిన గేదె విలువ రూ 35 వేలు ఉంటుందని ప్రభుత్వం ఆదుకోవాలని బాధితుడు కోరుతున్నాడు.

ఆధునిక పద్ధతిలో జంతువధ

- భక్తుల సౌకర్యానికి బహుకరించిన దాత ఆంజనేయులు

తాడ్వాయి, మే 17 (ఆంధ్రజ్యోతి): ములుగు జిల్లా తాడ్వాయి మండలం మేడారంలో వనదేవతలకు భక్తులు సమర్పించుకునే జతువధను ఆధునిక పద్ధతులు పాటించాని మహబూబ్‌నగర్ జిల్లాకు చెందిన వనదేవతల భక్తుడు కూరాకుల ఆంజనేయులు రూ.12లక్షల విలువగల అత్యాధునిక జంతువధశాలను పూజారులకు శనివారం బహుకరించారు. ఈ సందర్భంగా వధశాలలో పనిచేసేవారికి ఆధునిక పనిముట్ల పనితీరును చూపించారు. ఈ ఆధునిక వధశాలలో ప్రభుత్వ అనుమతులు పొందిన విదానంలో భక్తులకు, స్థానికులకు ఎలాంటి దుర్వాసనలు, ఇబ్బందులు కలుగకుండా తక్కువ శ్రమ, నీరుతో శుద్ధి మాంసం లభించేలా ఈ పరికరాలు ఉపయోగపడుతాయని పశు వైద్యుడు డాక్టర్ రామకృష్ణ తెలిపారు. ఈ వధశాలలో వ్యర్థాల నుంచి గోబర్ గ్యాస్ తయారీ ప్లాంట్, సోలార్ ప్లాంట్, పొల్యూషన్ మీటర్, వ్యర్థాలను పోగుచేసే 45 జాలిడబ్బాలు, 12 వాటర్, నీటి బకెట్‌లు, నీటిని తక్కువగా ఉపయోగించే 4 వాటర్ స్ప్రే బాటిల్స్ జంతువులను వదించే ట్రాలీ, 2వ్యర్థాల నిల్వా డ్రమ్ములు, పొడి ఎరువులు తయారీ స్టాండ్, ప్రత్యేక ఆధునిక వధశాల, గ్యాస్ పొయ్యిలు వంటి సామాగ్రిని ఉచితంగా అందించడం జరిగిందన్నారు. భక్తులకు శుద్ధి మాంసం లభించడం, పరిసరాల పరిరక్షణలో భాగంగా ఈ అవగాహన కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు. పూజారులు, వధశాల సిబ్బంది పాల్గొన్నారు.



మాంసాన్ని శుద్ధి చేస్తున్న సిబ్బంది

హేమాచల క్షేత్రంలో వసంతోత్సవ వేడుక

- సామూహిక సత్యనారాయణస్వామి వ్రతాలు



ఉత్సవమూర్తుల ఊరేగింపులో అర్చకులు, ఉద్యోగులు

మంగపేట, మే 17 (ఆంధ్రజ్యోతి) ములుగు జిల్లా మంగపేట మండలంలోని మల్లూరు హేమాచలకొండలపై వెలిసియున్న ఆదిలక్ష్మి చెంచులక్ష్మి సమేత లక్ష్మీనర్సింహస్వామి బ్రహ్మోత్సవాలు గత తొమ్మిది రోజులుగా భక్తి శ్రద్ధలతో జరిగాయి. చివరిరోజైన శనివారం ఉదయం ఆలయ ప్రాంగణంలో వెలిసియున్న శ్రీ రమ సత్యనారాయణస్వామి మూలవిరాట్‌కు భద్రాచలం విశ్రాంతి అర్చకుడు పొడిచేటి రామచంద్రాచార్యులు ఆలయ ప్రధానార్చకుడు అమరవాది మురళికృష్ణామాచార్యులు ఆధ్వర్యంలో అర్చక బృందం 10 రకాల అభిషేకాలు, అర్చనలు నిర్వహించారు. స్వామివారిని అలంకరించి స్వామివారికి మహా నివేదనను సమర్పించారు. అనంతరం ఉత్సవమూర్తులను పల్లకీలో ఊరేగింపు నిర్వహించి తిరువీధులలో పలురకాల కుంకుమలతో ముందుగా మూలవిరాట్‌కు తర్వాత ఉత్సవమూర్తులకు రంగులు చల్లుతూ వసంతోత్సవాన్ని భక్తుల ఆనందోత్సవాల మధ్య నిర్వహించారు. ఆలయం నుంచి ద్వైతమాత గుడి వరకు రంగులు ఒకరికి ఒకరు పరస్పరం చల్లుతూ పేట తుళ్లి ఆటలు ఆడారు. మధ్యాహ్నం శ్రీ రమ సత్యనారాయణస్వామి ఆలయం ముందు 20 జంటలతో సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాలను అర్చకులు నిర్వహించారు. తదనంతరం అన్నప్రసాద వితరణ గజవాహనసేవను ఘనంగా నిర్వహించారు. సుమారు 50 వేల మంది భక్తులు హాజరు కావడంతో ఆలయ ప్రాంగణమంతా కిక్కిరిసిపోయింది. ద్వైతమాత సమీపంలో హైదరాబాద్‌కు చెందిన అర్జున్‌గౌడ్ ఆధ్వర్యంలో 20 వేల మంది భక్తులకు మహా అన్నదానం నిర్వహించారు. నిర్వాహకులు యర్రా శ్రీధర్ బాబు, పూజారి శ్రీనివాస్, అల్లె జనార్ధన్, యర్రంకాని నారాయణలతో పాటు మల్లూరు గ్రామస్థులు కొందరు భక్తులకు చివరి రోజు నిర్వహించారు. ఉత్సవాలు ముగిసాయని ఆలయ అర్చకులు తెలిపారు.

నిబంధనలు పాటించకపోతే షాపుల సీజ్

మొగుళ్లపల్లి, మే 17 (ఆంధ్రజ్యోతి): మండలంలోని ఫర్టిలైజర్, పెస్టిసైడ్స్, విత్తనాల డీలర్లు ప్రభుత్వ నిబంధనలు పాటించాలని, లేనట్లయితే షాపులను సీజ్ చేయడం జరుగుతుందని మండల వ్యవసాయశాఖ అధికారి పింగిలి సురేందర్‌రెడ్డి హెచ్చరించారు. శనివారం స్థానిక రైతువేదికలో డీలర్లతో జరిగిన అవగాహన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. డీలర్లు తప్పనిసరిగా లైసెన్స్ కలిగి ఉండాలని, లైసెన్స్ లేకుండా ఎరువులు, పురుగుమందులు అమ్మకూడదని అన్నారు. రోజువారీగా నిల్వల వివరాలు స్టాక్‌బోర్డుపై రాయాలన్నారు. బ్లాక్ మార్కెటింగ్, ఎమ్మార్పీకంటే ఎక్కువగా అమ్మినట్లయితే లైసెన్స్‌ను రద్దు చేస్తామని హెచ్చరించారు. డీలర్లు సరుకులను ప్యాకెట్ రూపంలో మాత్రమే అమ్మకం చేయాలని, విడిగా అమ్మకూడదని అన్నారు. ఈ సమావేశంలో ఏఈఓలు, ఆయా షాపుల డీలర్లు తదితరులు పాల్గొన్నారు.

పుష్కరాల్లో ప్రభుత్వ వైద్య సేవలు భేష్

కాళేశ్వరం, మే17(ఆంధ్రజ్యోతి): కాళేశ్వరం సరస్వతి పుష్కరాల్లో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ భక్తులకు విస్తృత సేవలను అందిస్తోంది. స్థానిక పీహెచ్‌సీలో మెయిల్ క్యాంపు నిర్వహిస్తు పది ప్రధాన చోట్ల క్యాంపులను ఏర్పాటు చేశారు. సుమారు 300 మంది వైద్య సిబ్బంది, 42 మంది వైద్యులు విధులు నిర్వహిస్తున్నారు. దేవాలయం, సరస్వతి ఘాట్, పుష్కర ఘాట్‌ల వద్ద వడ దెబ్బతోగాని, వివిధ అనారోగ్య సమస్యలతో ఇబ్బంది పడ్డ భక్తులను అంబులెన్స్‌ల సహాయంతో తరలించిమెరుగైన వైద్యం అందిస్తున్నారు. క్రిటికల్ పేసెంట్లను స్థానిక పీహెచ్‌సీలో అందుబాటులో ఉన్న వైద్యులు పరిక్షించి వైద్యం అందిస్తున్నారు. శనివారం ఇద్దరు పేషెంట్లకు వైద్యం అందించిన వైద్యులు, ఒక పేసెంటును మెరుగైన వైద్యంకోసం భూపాలపల్లి వంద పడుకల ఆస్పత్రికి తరలించారు. శుక్రవారం 231 మంది రోగులకు వైద్యం అందించగా, శనివారం మధ్యాహ్నం వరకు 21 మంది రోగులకు వైద్యం అందించారు. జిల్లా వైద్యాదికారి మధుసూదన్ వైద్య సేవలను ఎప్పటికప్పుడు పరిక్షిస్తున్నారు.

పుష్కర విధుల్లో 400 మంది పారిశుధ్య సిబ్బంది

కాళేశ్వరం, మే17(ఆంధ్రజ్యోతి): అత్యంత వైబవంగా జరుగుతున్న సరస్వతి పుష్కరాల్లో భక్తుల సౌకర్యార్థం జిల్లా పంచాయతీ శాఖ ఆద్వర్యంలో పారిశుధ్య పనుల కోసం 400 మంది పారిశుధ్య కార్మికులను అధికారులు వినియోగిస్తున్నారు. కార్మికులతో పనులు చేయించడం కోసం జిల్లాలోని పంచాయతీ కార్యదర్శులను వినియోగించు కొంటున్నారు. కాళేశ్వర క్షేత్రంలోని అన్ని ప్రాంతాలను కలుపుకొని 18 సెక్టర్లు, 5 జోన్లుగా విభజించి పారిశుధ్య లోపం తలెత్తకుండా పనులు చేయిస్తున్నారు. ఈ పనులను జిల్లా పంచాయతీ అధికారి వీరభద్రయ్య, లేబర్ డిస్ట్రిబ్యూషన్ ఇన్‌చార్జి సాంబశివుడు పర్యవేక్షిస్తున్నారు.

వృద్దులకు పుష్కరాల విధుల సిబ్బంది చేయుత

కాళేశ్వరం, మే17(ఆంధ్రజ్యోతి): కాళేశ్వర్యం సరస్వతి పుష్కరాల్లో మూడవ రోజు భారిగా భక్తులు తరలి రావడంతో ప్రవేటు వాహనాలు లేక చాలా మంది వృద్దులు ఎండకు తట్టుకోలేక ఇబ్బందులు పడ్డారు. సరస్వతి ఘాట్ నుంచి పార్కింగ్ వరకు నడచి వెళ్లలేక, ప్రవేటు ఆటోలు లేక అవస్థలు పడుతుండటంతో పుష్కరాల విధులు నిర్వహించడానికి వచ్చిన కొంత మంది సిబ్బంది వృద్దులను వాహనాల పార్కింగ్ వరకు వారి ద్వీచ క్రవాహనాలపై తీసుకెళ్లారు. సరస్వతి పుష్కర ఘట్ నుంచి పార్కింగ్ వరకు, గుడి వరకు ఉచిత బస్సు సౌకర్యం ఏర్పాటు చేయాలని భక్తులు కోరుతు న్నారు.

హరిద్రాశృంగాలతో విశేష పూజలు



పసుపు కొమ్ములతో పూజలు చేస్తున్న మహిళలు

కాటారం, మే 17(ఆంధ్ర జ్యోతి):సరస్వతి పుష్కరాల్లో భాగంగా పలు సంస్థలు సైతం ఆధ్యాత్మిక కార్యక మాలను విరివిగా నిర్వహి స్తూ భక్తులకు ఉప దేశా లు చేస్తున్నాయి. కాళేశ్వర క్షేత్రంలోని నిర్మల గౌతామా శ్రమంలో వివిధ ప్రాంతాల కు చెందిన 18,108మంది సువాసినిల చేత సేకరించ బడిన హరిద్రాశృంగాల(పసుపు కొమ్ములు)తో విశేష పూజా కార్యక్రమాలు చేపడుతున్నారు. పలువురు పుష్కర భక్తులు దర్శించుకుని ప్రత్యేక పూజలు చేసి తమ మాంగళ్యబలం కలకాలం బాగుండాలని మొక్కుకుంటున్నారు. పుష్కరాలు ముగిసిన అనంతరం పసుపుకొమ్ములను మిల్లు పట్టించి మహిళలకు ఉచితంగా అందజేయడం జరుగుతుందని కార్య నిర్వాహకులు రాజవీరేశ్వరశర్మ, లలిత తెలిపారు.

బసవన్నా ప్రణామం..!

కాళేశ్వరం, మే 17(ఆంధ్ర జ్యోతి):సరస్వతి పుష్కరాలకు వసున్న భక్తులకు గ్రామాల్లో, పట్టణాల్లో కనిపించే పలు రకాల వేషధారులు, వృత్తులవారు కనువిందు చేస్తున్నారు. పలువురు గంగిరెద్దుల వారు బసవన్నలతో పుష్కర ఘాట్లలో ఉంటూ భక్తులకు వాటితో ఆశీర్వాదాల ందిస్తున్నారు. శివుడి వాహనమైన నంది ప్రతిరూపమైన బసవన్నలను భక్తులు మొక్కుకోవడం కనిపిస్తుంది.



బసవన్నకు మొక్కుతున్న భక్తులు

మారని ఖాకీల తీరు.!

కాళేశ్వరం, మే 17 (ఆంధ్ర జ్యోతి): పుష్కరాల్లో పోలీసుల ఓవర్ యాక్షన్ కొనసాగుతోంది. వారి వైఖరి మూలంగా సామాన్య భక్తులు అనేక ఇబ్బందులు పడుతున్నారు. 3వ రోజు కాళేశ్వరం ఆలయంలో విధుల్లో ఉన్న పోలీసులు శనివా రం అత్యుత్సాహం ప్రదర్శించారు. సామాన్య భక్తుల దర్శనానికి ఆపి వారికి సంబంధీకులు, తెలిసిన వారిని ప్రధాన గోపురం నుంచి దర్శనానికి దగ్గరుండి లోనికి పంపించారు. పుష్కరాల ఆరంభం నుంచి పోలీసులు అత్యుత్సాహం ప్రదర్శిస్తూ భక్తులను ఇబ్బందులు పెడుతున్నారనే విమర్శలు వస్తున్నాయి. ప్రశ్నించిన వారిపై ఓ దఫాలో చేయి చేసుకునేందుకు కూడా పోలీసులు వెనకాడటం లేదంటున్నారు. ఉన్నతాధికారులు దృష్టి పెట్టి పోలీసులు అత్యు త్సాహం ప్రదర్శించకుండా, సామాన్య భక్తులపై పెత్తనం చలాయించకుండా చూడాల్సిన అవసరం ఎంతైనా ఉందనే డిమాండ్ వ్యక్తమవుతోంది.



లోనికి వెళ్లకుండా అడ్డుకుంటున్న పోలీసులు

జాయ్ రైడ్ హాయ్,,హాయ్..!

కాళేశ్వరం, మే 17(ఆంధ్ర జ్యోతి): సరస్వతీ పుష్కరాలకు విచ్చేస్తున్న వేలాది మంది భక్తులతో వచ్చే పిల్లలను ఆనందింపజేసేందుకు అధికారులు ఏర్పాట్లు చేశారు. ప్రైవేట్ వ్యక్తులు పిల్లల పార్కులను ఏర్పాటు చేయగా ప్రభుత్వ శాఖల ఆధ్వర్యంలో వివిధ రకాల స్టాళ్లను ఏర్పాటు చేసి పిల్లలు రైడ్ చేయడానికి బ్యాటరీ వాహనాలను అందుబాటులో ఉంచారు. దీంతో పలువురు పిల్లలు జింకల ముఖాలతో కూడిన హాయ్..హాయ్ మంటూ వాహనాలను నడుపుతూ జాయ్ రైడ్ చేశారు.



బ్యాటరీ వాహనంలో రైడ్ చేస్తున్న భక్తులు

ఎట్టకేలకు స్థానిక ఆటోలు రయ్..రయ్..!

కాళేశ్వరం, మే 17(ఆంధ్రజ్యోతి):పుష్కరాలకు హాజరవుతున్న భక్తులను ఘాట్లకు, పార్కింగ్ ప్రదేశాలకు తీసుకెళ్లడానికి ఎట్టకేలకు స్థానిక ఆటోలన్నింటికీ అనుమతి లభించింది. వర్షం కురియడం, ట్రాఫిక్ జామ్ కావడంతో భక్తుల వాహనాలను దూరంగా నిలిపివేయడంతో వారు నదికి వెళ్లడం, రావడం ఇబ్బందిగా ఉండటంతో అధికారులు పెద్ద సంఖ్యలో ఆటోలు నడపడానికి అవకాశం ఇవ్వడం జరిగింది.

ముత్య కిడ్నీ సెంటర్‌లో అరుదైన శస్త్ర చికిత్స

లేజర్ విధానంలో మూత్రపిండ రాళ్లు తొలగింపు

వరంగల్ మెడికల్, మే 17 (ఆంధ్రజ్యోతి): అత్యంత అరుదైన లేజర్ చికిత్స విధానం ద్వారా మూత్రపిండ రాళ్లను శస్త్ర చికిత్స ద్వారా తొలగించామని హనుమకొండలోని ముత్య కిడ్నీ సెంటర్ ప్రముఖ యూరాలజిస్టులు డాక్టర్ మన్యం శ్రీనాథ్‌రెడ్డి, డాక్టర్ బచ్చు చందుకృష్ణ తెలిపారు. భద్రాచలానికి చెందిన 54 ఏళ్ల వ్యక్తి వెన్నుముక వంకరగా ఉండే సమస్య (క్రైఫో స్కోలియోసిస్)తోపాటు అభివృద్ధి చెందలేని ఎడమ ఊపిరితిత్తులతో బాధపడుతూ మూత్రపిండ రాళ్ల సమస్యతో తమ ఆస్పత్రికి వచ్చినట్లు తెలిపారు. కొన్నిరకాల వైద్య నిర్ధారణ పరీక్షల అనంతరం రోగి ఎడమ మూత్రపిండం పొజిషన్ తప్పుగా ఉండి అందులో మూడు రాళ్లు ఉన్నట్లు తెలిసిందని పేర్కొన్నారు. మూత్ర నాళాలు వంకరగా ఉండటం, వెన్నుముక వంకరగా ఉండటంతోపాటు బలహీనంగా ఉండటంవల్ల కిడ్నీ శస్త్ర చికిత్సతోపాటు స్పైనల్ అనస్థీషియా ఇవ్వడం కూడా పెద్ద సవాల్‌గా మారిందని వివరించారు. రోగి క్లిష్ట పరిస్థితిని దృష్టిలో ఉంచుకొని అనస్థీషియా వైద్య వైద్య నిపుణుడు డాక్టర్ కృష్ణ వైభోగి శరీరంలోని దిగువ భాగానికి మాత్రమే ఫైనల్ అనస్థీషియా సమర్థవంతంగా ఇచ్చి శస్త్ర చికిత్సకు సురక్షిత మార్గం ఏర్పర్చారని తెలిపారు. అనంతరం యూరాలజిస్టు డాక్టర్ మన్నెం శ్రీనాథ్‌రెడ్డి, డాక్టర్ బచ్చు చందుకృష్ణలు కలిసి అత్యాధునిక 60 వాట్ లేజర్ సాంకేతికతతో ఎడమ రెట్రోగ్రేడ్ ఇంట్రారినల్ సర్జరీ పూర్తి చేసి మూడు రాళ్లను కోత, కుట్టు లేకుండా 45 నిమి షాల్లో తొలగించా మని వివరించా రు. రోగి కోల ుకొని ఆరోగ్యంగా డిశ్చార్జ్ అయ్యారని, గతంలో హైదరాబాద్‌కు మాత్రమే పరిమితమైన శస్త్ర చికిత్సలు హనుమకొండలోని తమ ఆస్పత్రిలో అందుబాటులో ఉన్నాయని తెలిపారు.



మాట్లాడుతున్న డాక్టర్ మన్నెం శ్రీనాథ్‌రెడ్డి, డాక్టర్ బచ్చు చందుకృష్ణ

ఆంధ్రజ్యోతి సదా మీ సేవలో...

దమ్మున్న వార్తలతో అశేష ప్రజాదరణ చూరగొన్న ఆంధ్రజ్యోతికి చందాదారులుగా చేరాలనుకుంటున్నారా!

పత్రికా పంపిణీలో మీరు ఏమైనా అసౌకర్యం ఎదుర్కొంటున్న యెడల నిస్సంకోచంగా మాకు ఫోన్ చేసి చెప్పవచ్చును. మా సిబ్బంది సదా మీ సేవకు సిద్ధంగా వుంటారు.

సంప్రదించగలరు: జయశంకర్

Jayashankar Aco - 9985426984, Bhupalpally SR - 8008795764

Mulugu SR - 9849245045, Eturunagaram SR - 7673960447

ACM - 9985411664